APTEL 2009/31957
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

## ప్రభుత్వ కార్పొరేషన్ పదవుల్లో బీసీలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి

**బి.సి.విద్యార్థిసంఘంజాతీయ ప్రధానకార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 06



మునగాల:తెలంగాణరాష్ట్రజనాభాలో 50% పైగా ఉన్న బీసీలకు ప్రభుత్వం కార్పొరేషన్ చైర్మన్ ల పదవుల్లో అధిక ప్రాధాన్యత ఇవ్వాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు ఈ సందర్భంగా మునగాల విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కామారెడ్డి బిసి డిక్లరేషన్ రాహుల్ గాంధీ ప్రకటించినందున కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో కేటాయించబోయే ప్రభుత్వ కార్పొరేషన్ పదవులు బీసీలకు అధికంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు ప్రభుత్వం సామాజిక న్యాయం పాటించి ప్రభుత్వ పదవులలో అధికంగా కేటాయించాలని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు లో బీసీలు కీలక పాత్ర పోషించారాని పార్టీ పదవుల్లో కార్పొరేషన్ పదవుల్లో అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

దేవరకొండ నీలగిరి వార్త

లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ముదిగొండ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ గుద్దేటి జంగయ్య ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావానికి జయశంకర్ ఎనలేని కృషి చేశారని తన జీవితాన్నే అంకితం చేసిన గొప్ప మహనీయుడు జయశంకర్ అని అన్నారు .తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా కొనసాగి తెలంగాణ ఆవిర్భావం చూడకుండా అమరుడైన సిద్ధాంతకర్తాన్ని తెలిపారు. ఆయనను ఆగస్టు 6న తెలంగాణ వ్యాప్తంగా స్మరించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాతృనాయక్ , ఉపాధ్యాయులు తౌరియా, రాధా రాణి,వెంకటేశ్వర్లు ,శ్రీను, ప్రధాన కార్యదర్శి కాశి రెడ్డి రవీందర్ రెడ్డి, కోశాధికారి చిలుకూరి కాశీనాథ్, జోన్ గాజుల ఉషారాణి, గాజుల రాజేష్, వనం శ్రీనివాసులు, నల్లగాసు సత్యనారాయణ, వస్కుల సత్యనారాయణ, కుంచకూరి లక్ష్మణ్, దినేష్, హరి, తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరం





**దాత కీర్తిశేషులు కాశిరెడ్డి రఘుమారెడ్డి జ్ఞాపకార్థం ముదిగొండ గ్రామంలో ఉచిత కంటి పరీక్షల శిబిరం**

**157 ఉచితంగా కంటి పరీక్షలు 17 మందికి శాస్త్ర చికిత్సకు గుర్తింపు హైదరాబాదు తరలింపు**

దేవరకొండ నీలగిరి వార్త

ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో దాత కీర్తిశేషులు కాశిరెడ్డి రఘుమారెడ్డి జ్ఞాపకార్ధం వారి మనుమడు కాశిరెడ్డి సాత్విక్ రెడ్డి, తండ్రి కాశిరెడ్డి రవీందర్ రెడ్డి ఆర్థిక సహాయంతో గురువారం ముదిగొండ పాత గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ గుద్దేటి జంగయ్య మాట్లాడుతూ గతించిన వారి జ్ఞాపకార్థంగా పేదలకు ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించడానికి ముందుకు వచ్చిన దాతలను అభినందిస్తున్నట్లు తెలిపారు. కంటి సమస్యతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడకూడదని తరచుగా ఇలాంటి ఉచిత కంటి పరీక్షల శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో 157 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 17 మందికి శాస్త్ర చికిత్స నిర్వహించడానికి హైదరాబాదుకు పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుద్దేటి జంగయ్య, ప్రధాన కార్యదర్శి కాశిరెడ్డి రవీందర్ రెడ్డి, కోశాధికారి చిలుకూరి కాశీనాథ్, జోన్ చైర్మన్ గాజుల ఉషారాణి, లయన్స్ సభ్యులు గాజుల రాజేష్, వనం శ్రీనివాసులు, వస్కుల సత్యనారాయణ, నల్లగా సత్యనారాయణ కుంచకూరి లక్ష్మణ్, దినేష్, ఆప్తమాలిస్టు హరి, కమలాపూర్ ముదిగొండ మాజీ సర్పంచులు రేపాని ఇద్దయ్య, వడ్డేపల్లి జైహింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ శాఖ అధికారులు ప్రజా బాట

**ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉన్న తమదృష్టికి తీసుకురావాలి**

**విద్యుత్ శాఖ మండల ఏ.ఈ. వికాస్**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 06

మునగాల:మండలకేంద్రంలో విద్యుత్ అధికారులు గురువారం ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు, మండల కేంద్రంలోని గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర ఉన్న ట్రాన్స్ఫార్మ్ కి పిచ్చి చెట్ల తీగలను తొలగించారు,ఈసందర్భంగా ఏ.ఈ.వికాస్ మాట్లాడుతూ, ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉన్న తమదృష్టికి తీసుకునిరావాలని కోరారు, విద్యుత్ ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు, డిజిటల్ చెల్లింపులపై అవగాహన కల్పించారు, ప్రజలకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్తును అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు చెప్పారు, ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, లైన్మెన్ రాఘవాచారి, ఏ ఎల్ ఎం నరేష్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందించిన మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు

**దువ్వ వెంకటేశ్వర్ల కుటుంబానికి అందుతున్న ఆర్థిక సహాయం**

**5000 ఆర్థిక సాయం అందించిన మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు**

**ఆర్థిక సాయం అందించాలని వేడుకున్న వెంకటేశ్వర్లు**

**ఇంటికెళ్లి పరామర్శించి వెంకటేశ్వర్లు కుటుంబానికి సహాయం అందించి**

**అండగా ఉంటాం. అన్న చైర్పర్సన్**

**స్పందిస్తున్న మానవతా వాదులు**

దేవరకొండ నీలగిరి వార్త

అనారోగ్యంతో దాతల ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్న నిరుపేద కుటుంబానికి దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. దేవరకొండ పట్టణంలోని నాలుగో వార్డ్ సంజయ్ కాలనీలో ఇటీవల దువ్వ వెంకటేశ్వర్లు అనారోగ్య సమస్యలతో హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని కుటుంబం గడవడానికి ఆర్థిక సాయం అందించాలని పత్రికల ద్వారా కోరడంతో కథనాన్ని చూసిన దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్నశైలజా వెంకటేశ్వర్లు గురువారం వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్లి వివరాల అడిగి



తెలుసుకొని తక్షణ సహాయం కింద తన వంతుగా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆమె వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ చికిత్స పొందాలని తెలిపారు. సమస్యలు వచ్చినప్పుడు ఆత్మవిశ్వాసంతో ముందుకు నడవాలని తెలిపారు. మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, వారి వెంట సుమంత్ భార్గవ్, ముసిని అంజన్ ,గుండు నరేష్, పగిడిమర్రి శివ తదితరులు ఉన్నారు.

## చేనేత కళకు రాష్ట్రస్థాయి గుర్తింపు

**కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డులకు నలుగురు కళాకారులు**

గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి,ఆగస్టు 6:



చేనేత రంగంలో ప్రతిభ కనబరిచిన గట్టుప్పల్ ప్రాంతానికి చెందిన నలుగురు కళాకారులకు అరుదైన గుర్తింపు దక్కింది. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న ప్రతిష్ఠాత్మక కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత అవార్డులకు గట్టుప్పల్ ప్రాంతానికి చెందిన నలుగురు కళాకారులు ఎంపికయ్యారు. తమ సంస్థకు చెందిన కార్మికుల ప్రతిభకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభించడం పట్ల చేనేత పారిశ్రామిక నాయకులు వర్కాల శ్రీనివాస్, యాదగిరి హర్షం వ్యక్తం చేశారు.?ఈ సందర్భంగా వర్కాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. చేనేత కళాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రభుత్వం అవార్డులతో సత్కరించడం అభినందనీయమన్నారు. చేనేత రంగాన్ని బలోపేతం చేయడంతోపాటు కళాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి అవార్డులు దోహదపడతాయని పేర్కొన్నారు. తమ కార్మికుల నైపుణ్యానికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడం తమకు ఎంతో గర్వకారణమన్నారు.?నూతన డిజైన్లతో ప్రత్యేక గుర్తింపు?సంప్రదాయ పోచంపల్లి ఇక్కత్ చేనేతకు ఆధునికతను జోడిస్తూ తమ ఇక్కత్ డిజైనర్ల ద్వారా నూతన డిజైన్లు, వినూత్న ఆలోచనలతో చీరలను రూపొందిస్తున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. తమ సంస్థకు చెందిన గుండు చంద్రకళ, సంగిశెట్టి పద్మ, గుర్రం బాలరాజు, వాలుగొండ దశరథ్ చేనేత కళలో ప్రతిభ కనబరిచి అవార్డులకు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్‌లోనూ కొత్త డిజైన్లు, వినూత్న ఆవిష్కరణలతో పోచంపల్లి ఇక్కత్‌కు మరింత ప్రాచుర్యం తీసుకురావడంతోపాటు చేనేత రంగానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## నేరేడుగొమ్ము గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల అభివృద్ధికి రూ.88.35 లక్షలతో శంకుస్థాపన

**ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది**

**దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

దేవరకొండ నీలగిరి వార్త

నేరేడుగొమ్ము మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో గిరిజన సంక్షేమ నిధులు లిరూ.88.35 లక్షల వ్యయంతో చేపట్టనున్న కాంపౌండ్ వాల్, ప్రత్యేక మరమ్మత్తులు మరియు టాయిలెట్ బ్లాక్ నిర్మాణ పనులకు అధికారులతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గిరిజన విద్యార్థినులు మెరుగైన విద్యతో పాటు అన్ని వసతులతో చదువుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. నేరేడుగొమ్ము గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలకు సంబంధిత శాఖ ద్వారా మరిన్ని నిధులు మంజూరు చేయించి, పాఠశాలను అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్యా వ్యవస్థకు నూతన ఊపు వచ్చిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, కొత్త భవనాల నిర్మాణం, మరమ్మత్తులు, పరిశుభ్రత, భద్రత వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం మెస్ చార్జీలను పెంచడంతో పాటు కాస్మోటిక్ చార్జీలను కూడా పెంచి విద్యార్థులకు మెరుగైన ఆహారం, అవసరమైన వస్తువులు అందేలా చర్యలు తీసుకుందని ఎమ్మెల్యే తెలిపారు. ఇది విద్యార్థుల ఆరోగ్యం, చదువులపై సానుకూల ప్రభావం చూపుతోందన్నారు.అదేవిధంగా, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు ద్వారా ప్రభుత్వ విద్యను మరింత నాణ్యమైన స్థాయికి తీసుకెళ్లేందుకు చారిత్రాత్మక నిర్ణయాలుఅమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విద్య, మౌలిక సదుపాయాలు, సాంకేతిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం, విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తును అందించడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకురావడానికి తాను కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ పద్మ, సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల సిబ్బందితో పాటు జిల్లా ఉపాధ్యక్షుడు ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, గ్రామ సర్పంచ్ పులికంటి సుధాకర్, మాజీ జడ్పీటీసీ కేతావత్ బాలు నాయక్, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ బైరెడ్డి కొండల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు సీనియర్ నాయకుడు యుగేందర్ రెడ్డి, గిరి యాదయ్య, గడ్డం వెంకటయ్య సోమాని నాయక్, పరిసర గ్రామాల సర్పంచులు, కొప్పుల సురేందర్ రెడ్డి, హేమ్లా నాయక్, స్థానిక ఉప సర్పంచ్ ఎలిజర్ల శ్రీను, పరిసర గ్రామాల ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, రామావత్ మోహన్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, యువకులు, తండా వాసులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివి తహసిల్దార్ వి సరిత"ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి ఎంపీడీవో కుంటలరమేష్ దీన్ దయాల్

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: ఆగస్టు 06**

మునగాల:తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివని తహసిల్దార్ వి సరిత, ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్, అన్నారు గురువారం జయశంకర్ జయంతిని మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు, ఈకార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తాహసీల్దార్ వి సరిత, మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్, జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,తెలంగాణరాష్ట్ర సాధన కోసం జయశంకర్ సార్ చేసిన సేవలు, త్యాగాన్ని గుర్తుచేసుకొని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ నాపరాజు రామారావు, ఏపీవో శైలజ, ఏపిఎం కర్ణాకర్, జూనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార, మునగాలగ్రామపంచాయతీకార్యదర్శి టి చంద్రశేఖర్, మొలుగూరి రమేష్, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు...





## కూకట్పల్లి సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయండి. బండి రమేష్

**నీలగిరి వార్త**

కూకట్పల్లి నియోజకవర్గం లోని పలు సమస్యలు,అభివృద్ధి పనులపై సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజనని టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ కలిసి నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరుతూ వినతిపత్రం అందజేశారు. చాలాకాలంగా మూసాపేట్ వై జంక్షన్ ఫ్లైఓవర్ సమస్యలున్నాయని,మూసాపేట్ రోడ్ వైండింగ్,లేక్ వ్యూ,బాలానగర్ నాలాలు,సిల్ట్ పనులు పెండింగ్ లో ఉన్నాయని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. చాలా కాలనీల్లో రోడ్లు పాడైపోయి ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న విషయం పరిశీలనలో తేలిందని పార్కుల అభివృద్ధిపై కూడా దృష్టి పెట్టి తగిన నిధులు మంజూరు చేసి పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. బండి రమేష్ విన్నపంపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ సృజన వీలైనంత త్వరలో నిధులు కేటాయించి పనులు పూర్తి చేయటానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు



## ఆషాఢ బోనాల సందడిలో కూకట్‌పల్లి దేవాలయాలు

### వేడుకలలో పాల్గొని అమ్మవార్ల ఆశీస్సులు పొందిన బండి రమేష్

**నీలగిరి వార్త,**

ఆషాఢ మాసం ముగింపు సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలోని అమ్మవారి దేవాలయాలు బోనాల ఉత్సవాలతో భక్తుల రద్దీతో కళకళలాడుతున్నాయి. ఈ సందర్భంగా దేవాలయ కమిటీల ఆహ్వానం మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ మూసాపేటలోని శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి ఆలయం, ఎల్లమ్మ ఆలయం, ముత్యాలమ్మ ఆలయం, బంగారు మైసమ్మ ఆలయం, పోచమ్మ ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ఆషాఢ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. అమ్మవారి కటాక్షంతో రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. అలాగే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ-బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి-బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, మూసాపేట అధ్యక్షులు తూము సంతోష్, మల్లేష్ యాదవ్, సప్పిడి భాస్కర్, తోట రాజు, బాలరాజు, జోజమ్మ, దేవాలయ కమిటీ సభ్యులు,



# ప్రజల సమస్యలపై పోరాటమే కమ్యూనిస్టుల ధ్యేయం

### కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా సీపీఐ ప్రచార యాత్ర

### పల్లా వెంకట్ రెడ్డి సిపిఐ జాతీయ కార్యదర్శి

**దేవరకొండ నీలగిరి వార్త**

దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతూ, సామాన్య ప్రజలపై ధరల భారం, నిరుద్యోగం, ప్రైవేటీకరణ, సంక్షేమ పథకాల కోతలతో కేంద్ర ప్రభుత్వం ప్రజల జీవితాలను సంక్షోభంలోకి నెట్టిందని సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం దేవరకొండ పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో జరిగిన సిపిఐ నియోజక వర్గ సమావేశం లో మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన విద్య, వైద్యం, ఉపాధి వంటి మౌలిక హక్కులను కూడా వ్యాపార వస్తువులుగా మార్చడం దుర్మార్గమైన పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు . కార్మికులు, రైతులు, యువత, విద్యార్థులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని, ప్రజల కష్టాలపై లాభాలు ఆర్జించే కార్పొరేట్ అనుకూల విధానాలను సీపీఐ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ఒత్తిడి తెచ్చే లక్ష్యంతో ఆగష్టు 6 నుంచి ఆగస్టు 14 వరకు రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ పాదయాత్రలను ప్రచార యాత్ర లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు . నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ, ప్రభుత్వ విద్యా, వైద్య రంగాల బలోపేతం, ఖాళీ ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, మహిళల భద్రత, కార్మిక--రైతు హక్కుల పరిరక్షణ, రాజ్యాంగం--ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఈ ప్రచార యాత్రలు సాగుతాయని తెలిపారు. ప్రజల సమస్యలపై రాజీలేని పోరాటమే కమ్యూనిస్టుల జీవన విధానమని, ప్రజలంతా ఈ ప్రచార ఆందోళన లోభాగస్వాములై ప్రజా ఉద్యమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.



సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి ప్రారంభం అయిన ప్రచార ఆందోళన నల్లగొండ జిల్లా మునుగోడు లో ప్రారంభమైందని దేవరకొండ నియోజక వర్గంలో 9 వ తేదీ నుంచి 12వ తేదీ వరకూ ప్రచార కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు.ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయటం లో. కేంద్ర ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు.బీజేపీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా దేశంలో మార్పు మొదలైందని అన్నారు. విద్యార్థుల,రైతుల ఆందోళనలతో ప్రభుత్వం దిగిరాక తప్పలేదని త్వరలో కేంద్రం లో ప్రభుత్వం మార్పు జరగాలని అన్నారు ముందుగా ప్రచార జాతా పోస్టర్ ఆవిష్కరణ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు తుమ్ బుచ్చిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్ కనకాచారి , దేప సుదర్శన్ రెడ్డి పోలే వెంకటయ్య, ఏండి మైనుద్దీన్, ఉప్పునూతల వెంకటయ్య, జి వెంకటేశ్వర రెడ్డి, కే జయరాములు, నూనె వెంకటేశ్వర్లు, జే వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

# రీ-సర్వేతో భూ సమస్యలకు చెక్

### రైతులు చురుగ్గా పాల్గొనాలి: ఆర్డీవో శ్రీదేవి

**గట్టుప్పల్, నీలగిరి వార్త ప్రతినిధి,ఆగస్టు 6:**

భూముల రీ-సర్వే ప్రక్రియను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చండూరు ఆర్డీవో శ్రీదేవి సూచించారు. రీ-సర్వే పూర్తయితే భూముల హద్దులు, విస్తీర్ణం, రికార్డుల వివరాల్లో స్పష్టత ఏర్పడి భవిష్యత్‌లో భూ వివాదాలకు అడ్డుకట్ట పడుతుందని తెలిపారు. గురువారం గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామంలో కొనసాగుతున్న రీ-సర్వే పనులను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రీ-సర్వేలో ప్రతి భూభాగానికి సంబంధించిన వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని సర్వే బృందానికి సూచించారు. రైతులు సర్వే సమయంలో తప్పనిసరిగా అందుబాటులో ఉండి తమ భూముల వివరాలను పరిశీలించుకోవాలని కోరారు. పట్టాదారు పాస్‌బుక్, రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇతర చట్టబద్ధమైన ఆధారాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. భూముల హద్దులు కచ్చితంగా నిర్ధారణ కావడంతో భవిష్యత్‌లో సరిహద్దు వివాదాలు, భూ రికార్డుల సమస్యలు తగ్గుతాయని పేర్కొన్నారు. రీ-సర్వేను రైతులందరూ బాధ్యతగా భావించి అధికారులకు సహకరించాలని కోరారు.

### జయశంకర్‌కు నివాళి

అనంతరం గట్టుప్పల్ తహసీల్దార్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీదేవి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన



కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన కృషిని కొనియాడారు.
కార్యక్రమంలో తహసీల్దార్ కె.రాములు, డిప్యూటీ తహసీల్దార్ రమాకాంత్‌రెడ్డి, ఆర్ఐ చిరంజీవి, రెవెన్యూ సిబ్బంది, జీపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# సర్ కార్యక్రమం పై అఖిలపక్ష సమావేశం

### మండల వ్యాప్తంగా 100% సర్ కార్యక్రమం విజయవంతం

### తహసిల్దార్ వి సరిత

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: ఆగస్టు05**

మునగాల:సమగ్ర ఓటర్ సవరణ (ఎస్ఐఆర్) సర్ కార్యక్రమంపై చర్చించేందుకు గురువారం మండలకేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంనందు తహసిల్దార్ సరిత అధ్యక్షతన అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసమావేశంలో తహసిల్దార్ సరిత మాట్లాడుతూ,మండల వ్యాప్తంగా సర్ కార్యక్రమంలో భాగంగా 100% పూర్తిస్థాయి పారదర్శకంగా ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పూర్తిచేసి పోలింగ్ బూతుల వారిగా ఓటర్ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసే ప్రక్రియ ఆగస్టు3 నాటికి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. మండలంలోనిసర్ కార్యక్రమంలో తమ యొక్క వివరాలను పొందుపరచడంలో ఏమైనా లోటుపాట్లు జరిగిన లేదా సాంకేతికంగా సమస్యలు తలెత్తి తమ యొక్క వివరాలను సమర్పించని వారు ఎవరైనా ఉన్నట్లయితే వారు తక్షణమే తమ గ్రామంలోనే ఓటు హక్కు కావాలని కోరుకుంటే ఆగస్టు 10వ తారీఖు లోపు తమ యొక్క వివరాలను స్థానిక బిఎల్ఓ ల ద్వారా నమోదు చేసుకునే చివరిఅవకాశం ఉన్నదని ఆమెతెలిపారు. మండలవ్యాప్తంగా నిర్వహించిన సర్ కార్యక్రమంలో ఒకే వ్యక్తి రెండు ఓట్లు కలిగి ఉన్న లేదా.చనిపోయిన వారు మరియు ఓటు హక్కును ఇతర ప్రాంతానికి మార్చుకునే వారి వివరాలు



ఇప్పటికే పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయడం జరిగిందని ఆమె తెలిపారు. మండలంలోసర్ కార్యక్రమం విజయవంతం కోసం కృషిచేసిన అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులకు మరియు బిఎల్ఓ లకు బిఎల్ఎ లకు ఆమె ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసర్ల కోటేశ్వరరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, సిపిఐ మండల నాయకులు సిహెచ్ సీతారామ్, బిజెపి మండల అధ్యక్షుడు మైలారిశెట్టినాగేశ్వరరావు, అఖిలపక్ష రాజకీయ పార్టీలనాయకులు ఓరుగంటి రవి, సత్యనారాయణ రెడ్డి, దొంగరి శ్రీను, స్వరాజ్యం, కలకోవ సర్పంచ్ మండవ వెంకటాద్రి, ఆర్ఐ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10న,జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### భవన నిర్మాణ కార్మిక సంఘం పిలుపు.

**నీలగిరి వార్త,హుజూర్ నగర్**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణం లోని సి ఐ టి యు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో గురువారం ఆగస్టు 10న, నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ హుజూర్ నగర్ నియోజకవర్గ మండలాల అధ్యక్షులు, హకార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాల్క సోమయ్య గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమానికే వినియోగించాలని,జీవో నెం.12ను రద్దు చేసి కార్మికులకు సంక్షేమ పథకాలను నేరుగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్ లో ఉన్న అన్ని సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలని,వృద్ధాప్య పెన్షన్, ప్రమాద భీమా,ప్రసూతి, వివాహ,విద్యా సహాయాలను పెంచి అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 10న,హుజూర్ నగర్ పట్టణం లోని ఇందిరా చౌక్ వద్ద నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమానికి హుజూర్ నగర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల భవన నిర్మాణ కార్మికులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో నియోజకవర్గం లోని పాలకీడు మండల భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ధనావతు నెహ్రూ,గరిడేపల్లి మండల అధ్యక్ష్య,కార్యదర్శులు జంజనం కోటేశ్వరరావు,నందిపాటి నరహరి, మేళ్లచెరువు మండల అధ్యక్షుడు లకావత్ బాలాజీ నాయక్,నేరేడుచర్ల మండల




అధ్యక్షుడు యాదవ శ్రీనివాస్,మఠంపల్లి మండల అధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా, హుజూర్ నగర్ మండల కోశాధికారి కస్తాల శాంతయ్య,టౌన్ కోశాధికారి కంచుపాటి రాంబాబు,షేక్ నాగుల్ మేరా, ఉప్పతల్ల రామకృష్ణ,ధర్మయ్య,ఉమాదేవి తదితరులు హాజరయ్యారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత...
# ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ ప్రజలతో మమేకం





### టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మియాపూర్ నాయకులు, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఛైర్మన్, మియాపూర్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ ఆయనతో కలిసి పాల్గొన్నారు.మియాపూర్ ప్రాంతంలో నెలకొన్న పలు ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో మియాపూర్‌కు చెందిన ప్రతినిధులు నల్లగండ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వి. జగదీశ్వర్ గౌడ్ ని కలిసి వినతిపత్రాలను సమర్పించారు. ప్రజల సమస్యలను ఓర్పుగా ఆలకించిన ఆయన, అత్యవసర అంశాలపై వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిగిలిన సమస్యలను కూడా ప్రాధాన్యతా క్రమంలో త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.అనంతరం హాఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ బస్తీలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవి అమ్మవారి 5వ వార్షిక మహోత్సవం సందర్భంగా ఆలయంలో జరిగిన కళ్యాణ మహోత్సవంలో జగదీశ్వర్ గౌడ్ స్థానిక నాయకులు, భక్తులతో కలిసి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోచమ్మ దేవి అమ్మవారి దివ్య ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని, తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో కనకమామిడి నరేందర్ గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లక్ష్మణ్ గుప్తా, పాండు ముదిరాజ్, దేవ, హేమంత్ గౌడ్, బస్తీ అధ్యక్షులు కేశవ్, వంశీ, రత్నాచారి, నాయకులు శోభన్, గోపాల్, యాదగిరి, సీతారాం, రాజు, నరేందర్, వినోద్ కుమార్, సాయినాథ్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా బోనాల మహోత్సవం సందర్భంగా మాధాపూర్ శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు శ్యామ్ నాయక్ తదితరులు వి. జగదీశ్వర్ గౌడ్ ని, యలమంచి ఉదయ్ కిరణ్ ని మర్యాదపూర్వకంగా కలిసి బోనాల మహోత్సవాల్లో ముఖ్య అతిథులుగా పాల్గొని శ్రీ మహంకాళి అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆహ్వానించారు.ఈ కార్యక్రమాల్లో రామకృష్ణ, కిరణ్, సత్యనారాయణ, శశి, వంశీ, రత్నాచారి, కనకమామిడి నరేందర్ గౌడ్, లక్ష్మణ్ గుప్తా, పాండు ముదిరాజ్, దేవ, హేమంత్ గౌడ్, కేశవ్, శోభన్, గోపాల్, యాదగిరి, సీతారాం, రాజు, నరేందర్, వినోద్ కుమార్, సాయినాథ్, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

## శాకాంబరీ అలంకరణలో భక్తులను ఆకట్టుకున్న శ్రీ నల్ల పోచమ్మ, శ్రీ ముత్యాలమ్మ అమ్మవార్లు

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

నేరేడ్మెట్ బోనాల మహోత్సవాల సందర్భంగా నేరేడ్మెట్‌లోని శ్రీ నల్ల పోచమ్మ, శ్రీ ముత్యాలమ్మ అమ్మవార్లను శాకాంబరీ మాతలుగా అత్యంత వైభవంగా అలంకరించారు. పండ్లు, కూరగాయలు, ఆకుకూరలతో రూపొందించిన ప్రత్యేక అలంకరణలో అమ్మవార్లు భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. అనంతరం అమ్మవార్ల ఎదుట అద్దం ఉంచగా, తమ అలంకరణను తిలకిస్తున్నట్లుగా కనిపించిన దృశ్యం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ అపూర్వ ఘట్టాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్ల ఆశీస్సులు పొందారు.





# 20 నెలల్లో 150 జీసీసీలు 1.5 లక్షల ఉద్యోగాలు
# జేఎల్ఎల్ జీసీసీ ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త :**

గత 20 నెలల కాలంలో తెలంగాణలో కొత్తగా ఏర్పాటైన 150 గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు (జీసీసీలు) ద్వారా 1.5 లక్షల మందికి ఉపాధి లభించిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో జేఎల్ఎల్ సంస్థ ఏర్పాటు చేసిన గ్లోబల్ కెపబిలిటీ సెంటర్‌ను గురువారం నాడు ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులకు అనువైన ప్రాంతాలను గుర్తించి సిఫారసు చేసే సంస్థగా జేఎల్ఎల్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. అలాంటి సంస్థ హైదరాబాద్‌ను తన జీసీసీ కేంద్రంగా ఎంచుకోవడం తెలంగాణ సామర్థ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా సంప్రదాయ ఐటీ కార్యకలాపాలు మార్పులకు లోనవుతున్న తరుణంలో, ఇన్నోవేషన్ ఆధారిత జీసీసీలు భవిష్యత్ ఉపాధికి ప్రధాన కేంద్రాలుగా అవతరిస్తున్నాయని చెప్పారు. కృత్రిమ మేధ (ఏఐ), ఆటోమేషన్ ప్రభావంతో సాంకేతిక రంగంలో మార్పులు వచ్చినా జీసీసీల ప్రాధాన్యం ఏమాత్రం తగ్గలేదని స్పష్టం చేశారు.తెలంగాణలో జీసీసీల వేగవంతమైన విస్తరణకు అత్యుత్తమ మౌలిక వసతులు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, పరిశ్రమలకు అనుకూలమైన ప్రభుత్వ విధానాలు ప్రధాన కారణాలన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధిలో ఔటర్ రింగ్ రోడ్ ఎంత కీలక పాత్ర పోషించిందో, ఇప్పుడు రీజినల్ రింగ్ రోడ్, ఏఐ సిటీ, భారత్ ఫ్యూచర్ సిటీ వంటి ప్రాజెక్టులు భవిష్యత్ పెట్టుబడులకు బలమైన పునాది వేస్తున్నాయని చెప్పారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ, ఏఐ, డీప్‌టెక్, అధునాతన సాంకేతిక రంగాలకు అవసరమైన మానవ వనరులను రాష్ట్రం సిద్ధం చేస్తోందన్నారు.హైదరాబాద్‌కు 16% జాతీయ వాటా2024 నుంచి 2026 మధ్య దేశవ్యాప్తంగా జీసీసీల కార్యాలయ లీజింగ్‌లో హైదరాబాద్ వాటా 16 శాతంగా నమోదైందని మంత్రి తెలిపారు. అదే సమయంలో నగరంలో జరిగిన మొత్తం కార్యాలయ లీజింగ్‌లో జీసీసీల వాటా 42 శాతానికి చేరుకోవడం హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థలో వాటికి పెరుగుతున్న ప్రాధాన్యాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. ఆరోగ్య సంరక్షణ, బయోటెక్నాలజీ, సెమీకండక్టర్ రంగాలకు చెందిన జీసీసీల ఏర్పాటులోనూ



హైదరాబాద్ తొలి ఎంపికగా నిలుస్తోందని పేర్కొన్నారు. దీంతో ఐటీ కేంద్రంగా మాత్రమే కాకుండా, అత్యాధునిక సాంకేతిక రంగాల్లోనూ ప్రపంచ స్థాయి ఆవిష్కరణలకు వేదికగా నగరం ఎదుగుతోందన్నారు.1,600 మందికి ఉద్యోగాలుజేఎల్ఎల్ ఏర్పాటు చేసిన గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభిస్తే వచ్చే రెండేళ్లలో సుమారు 1,600 మందికి ఉపాధి లభించనుంది. ఫైనాన్స్, మానవ వనరులు, ప్రాజెక్టు నిర్వహణ, లీజ్ అడ్మినిస్ట్రేషన్, అడ్వాన్స్‌డ్ అనలిటిక్స్, టెక్నాలజీ ఆధారిత సేవలను ప్రపంచవ్యాప్తంగా జేఎల్ఎల్ కార్యకలాపాలకు ఈ కేంద్రం సేవలను అందిస్తుంది.కార్యక్రమంలో జేఎల్ఎల్ ఇండియా సీఈఓ రాధా ధిర్, హైదరాబాద్ సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ పట్నాయక్, గ్లోబల్ సర్వీస్ సెంటర్ హెడ్ ధీరజ్ పోప్లీ, ఐటీ శాఖ సలహాదారు సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక తెలంగాణ టిఆర్ఎస్ అధినేత కవిత తోనే సాధ్యం

### శేరిలింగంపల్లి ఇంచార్జీ వాసిలీ చంద్రశేఖర్ ప్రసాద్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త:**

తెలంగాణ రక్షణ సేన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత తోనే సామాజిక తెలంగాణ సాధ్యమని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జీ వాసిలీ చంద్రశేఖర్ ప్రసాద్ అన్నారు. రంగారెడ్డి జిల్లా లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో గురువారం రోజు జరిగిన సామాజిక తెలంగాణ సంకల్ప సభకు శేరిలింగంపల్లి ఉంచార్జి చంద్రశేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో నియోజకవర్గంనుండి 1000 మంది టిఆర్ఎస్ నాయకులు ర్యాలీ గా వెళ్లి సభను విజయవంతం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు, ఎస్సీలకు, ఎస్టీలకు, మైనార్టీలకు అగ్రవర్ణాల పేదలకు నిజమైన సామాజిక తెలంగాణ సాధ్యపడాలంటే అది టిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులను, అమరవీరుల కుటుంబాలను, మహిళలను, నిరుద్యోగ యువతను, రైతులను హక్కున చేర్చుకొని కల్వకుంట్ల కవిత కాపాడుకుంటుందని, తెలంగాణ రాష్ట్రం వచ్చాకా ఏం మార్పు వచ్చిందని, సకల జనులంతా ఏమి కోల్పోయారని, ఏం చేస్తే స్వరాష్ట్ర స్వచ్ఛమైన పాలనలో సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు వస్తాయని తెలిపేందుకే ఈ సభ అని తెలిపారు. ప్రజలు ఏం కోరుకుంటారో అవన్నీ కవిత చేసి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ సత్తా ఏమిటో చూపిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు అస్లాం, దయానంద్, కుమార్, విష్ణు, మురుగేసన్, ప్రవీణ్, సూర్యప్రకాష్, యాదగిరి, రాంభూపాల్ రెడ్డి,స్వామి గౌడ్, వలి, చందు, అసిఫ్, లక్ష్మి, మాధవి మరియు నాయకులు 1000 మంది వరకు శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభను విజయవంతం చేసిన నాయకులుకు, కార్యకర్తలకు చంద్ర శేఖర్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.




## ఘనంగా అంబేద్కర్ నగర్ లో పోచమ్మ తల్లి ఆలయ 5వ వార్షిక మహోత్సవం..

### అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహణ..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

హాఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ బస్తీలో శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవి అమ్మవారి 5వ వార్షిక మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ స్థానిక నాయకులు, భక్తులు, ప్రజలతో కలిసి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ శ్రీ పోచమ్మ దేవి అమ్మవారి దివ్య ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని, తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు.
ఈ కార్యక్రమంలో మియాపూర్ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్, కనకమామిడి నరేందర్ గౌడ్, ధాత్రినాథ్ గౌడ్, బాలింగ్ గౌతమ్ గౌడ్, నిమ్మల రామకృష్ణ గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లక్ష్మణ్ గుప్తా, పాండు ముదిరాజ్, దేవ, హేమంత్ గౌడ్, బస్తీ అధ్యక్షులు కేశవ్, వంశీ, రత్నాచారి, అంబేద్కర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు శోభన్, గోపాల్, యాదగిరి, సీతారాం, రాజు, నరేందర్, మహేష్ కుమార్,వినోద్ కుమార్, సాయినాథ్, జ్ఞానేశ్వర్, ఎర్ర మహేష్, బాబీ, సురేష్, శ్రవణ్, స్థానిక ప్రజలు ,భక్త మహాశయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాల హయత్ నగర్ లో ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ 92వ జన్మదిన వేడుకలు

**హయత్ నగర్ నీలగిరి వార్త (ఆగస్టు 6):**

ప్రభుత్వ జూనియర్ కళాశాల హయత్ నగర్ లో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ, జయంతిని బుధవారం హయత్ నగర్ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటికం నర్సింగ్ రావు మరియు ఎన్ ఎస్ ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 92 వ జయంతి ని నిర్వహించారు, ఈ సందర్భంగా కటికం నర్సింగ్ రావు మరియు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి సురేష్ బాబు జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి,వారు మాట్లాడుతూ జయశంకర్ విద్యార్థిగా, అధ్యాపకుడిగా, వైస్ ఛాన్సలర్ గా, ఉద్యమకారుడిగా తెలంగాణకు చేసిన సేవలను కొనియాడారు. రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డా.డి.శ్రీపతి నాయుడు మాట్లాడుతూ ఆ రోజుల్లో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని చక్కగా వివరించి, తెలంగాణ ప్రాంత ప్రజలను చైతన్య వంతులను చేసి తెలంగాణ ఉద్యమానికి పునాది వేసిన వ్యక్తి జయశంకర్ అని వారి యొక్క జీవితాన్ని విద్యార్థినీ విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాళ్ళు శ్రీనివాస్ రెడ్డి, ఇందిరా, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. బి నరసింహ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా.డి.మధు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.ఇ.యాదగిరి రెడ్డి, డా. ఎస్.శారదాదేవి, ఫిజికల్ డైరెక్టర్ డా.కే. అనిత, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది,మన అలోచన సాధన సమితి కార్యవర్గ సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




# బీజేపీ జిల్లా అధ్యక్షులుగా యు రమేష్ కుమార్

**తాండూరు, ఆగస్టు 6 :**



బీజేపీ జిల్లా అధ్యక్షులుగా యు రమేష్ కుమార్ నియమితులు అయ్యారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర అధిష్టానం ఉత్తర్వులు జరిచేసింది. ఈ మేరకు యు రమేష్ కుమార్ జిల్లా నాయకులను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ తనపై పెట్టి జిల్లా అధ్యక్ష బాధ్యత కట్ట బెట్టినందుకు వమ్ము చేయకుండా పనిచేస్తానని అన్నారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రాంచేందర్ రావు కు,కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు, జిల్లా పెద్దలు కరణం ప్రహ్లాద్ కి, జిల్లా నాయకులకు, మండలాల అధ్యక్షులకు, కార్యకర్తలకు. హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# దొమ్మేరులో ఘనంగా జక్కంపూడి రామ్మోహన్ రావు 73వ జయంతి వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : మాజీ మంత్రి స్వర్గీయ జక్కంపూడి రామ్మోహన రావు 73వ జయంతి వేడుకలను గురువారం కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో వైఎస్ఆర్సీపీ రాష్ట్ర యూత్ వింగ్ కార్యదర్శి కొమ్మన మణిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు జక్కంపూడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్ఆర్సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇంచార్జి తలారి వెంకట్రావు చేతుల మీదుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ తలారి వెంకట్రావు , వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ మాట్లాడుతూ, జక్కంపూడి రామ్మోహన రావు ఒక గొప్ప కార్మిక నాయకుడిగా మరియు ప్రజా ప్రతినిధిగా ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేశారని కొనియాడారు. ఆయన చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, పేదల అభ్యున్నతి కోసం చేసిన నిరంతర సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. ఎలాంటి ఆశలు ఆశయాలు లేకుండా నిబద్ధతతో పనిచేసిన ఆయన, నేటి తరం రాజకీయ నాయకులకు ఒక ఆదర్శప్రాయమైన మార్గదర్శి అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు కంఠమణి రమేష్ బాబు, వల్లభశెట్టి శ్రీనివాస్, బోడపాటి హనుమంతరావు, పప్పొప్పుల లక్ష్మణ్, ఇంటి వీర్రాజు, పరిమి సోమరాజు, కవల నాగేశ్వరరావు మరియు మణిబాబు యూత్ సభ్యులు తదితరులు పాల్గొని జక్కంపూడికి నివాళులు అర్పించారు.



# మైలారం దేవరంపల్లి లో. ఎమ్మార్పీఎస్ గ్రామ నూతన కమిటీ ఏర్పాటు.అధ్యక్షులుగా. కే ప్రవీణ్

**వికారాబాద్ ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి. చిట్టికిద్ద కిష్టయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక**

**యువత ముందుకు రావడం ఎంతో సంతోషకరం. ఎమ్మార్పీఎస్. మండల ఇంచార్జ్. చిట్టి గిద్ద కృష్ణయ్య**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

మైలారం దేవరంపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ వికారాబాద్ మండల ఇన్చార్జ్. చిట్టి గిద్ద కృష్ణయ్య ఆధ్వర్యంలో మైలారం దేవరంపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షులు కే ప్రవీణ్ కుమార్. ఉపాధ్యక్షులుగా ఎన్.యాదయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వికారాబాద్ మండల ఇంచార్జ్. చిట్టి గిద్ద కృష్ణయ్య మాట్లాడుతూ. సామాజిక న్యాయం సాధనలో యువత కీలక పాత్ర పోషించాలని. ఎమ్మార్పీఎస్ ఆశయాలను గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి యువ నాయకులు ముందుకు రావడం ఎంతో సంతోషకరమని అన్నారు. సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కే ప్రవీణ్



కుమార్ ఉపాధ్యక్షులు ఎన్ యాదయ్య తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ గ్రామ ప్రజలకు సేవ చేయడంతో పాటు ఎమ్మార్పీఎస్ కార్యక్రమాలను ప్రజలకు తీసుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు. గ్రామ ప్రజలు యువకులు. పెద్దలు కార్యకర్తలు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఐ. పంగిడి బాధితునికి వైద్య సహాయం అందజేత

**కొవ్వురు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామానికి చెందిన పులిదిండి దాసుబాబు పాస్టర్ అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో, ఆయన కుటుంబానికి ప్రభుత్వం నుండి ఆర్థిక భరోసా లభించింది. కొద్ది రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ బారిన పడిన దాసుబాబు రాజమండ్రి కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.కుటుంబం యొక్క ఆర్థిక పరిస్థితిని గమనించిన స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ విషయాన్ని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సీనియర్ తెలుగుదేశం నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన నాయకులు ముఖ్యమంత్రి సహాయ నిధికి ప్రతిపాదనలు పంపగా, ఎల్ఓసి (లెటర్ ఆఫ్ క్రెడిట్) ద్వారా రూ. 1,23,000 మంజూరయ్యాయి. గురువారం కొవ్వూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దాసుబాబు భార్యకు మంజూరైన చెక్కును అందజేశారు. కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పడి వెంకటేశ్వరరావు, ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ, టీడీపీ సీనియర్ నాయకులు ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ చేతుల మీదుగా ఈ ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి



నాయకులు కొడూరి కాశీ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 16న కొవ్వూరులో జరిగే ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు బైపాస్ మీదుగా వెళ్లే అన్ని బస్సులను కొవ్వూరు బస్టాండ్ వరకు తీసుకురావాలని, కోవిడ్ ముందు నిలిపివేసిన రైళ్లను కొవ్వూరు రైల్వే స్టేషన్‌లో పునరుద్ధరించడంతో పాటు అదనంగా ఎక్స్‌ప్రెస్, సూపర్‌ఫాస్ట్ రైళ్లను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 16వ తేదీన బస్టాండ్ నుండి రైల్వే స్టేషన్ వరకు పురజనుల భాగస్వామ్యంతో ర్యాలీ నిర్వహించనున్నారు. ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ పట్టణంలో గురువారం విస్తృతంగా కరపత్రాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆగస్టు 16న చేపట్టే శాంతియుత ర్యాలీకి అనుమతి ఇవ్వాలని కోరుతూ కొవ్వూరు డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ దేవ కుమార్‌కు నాయకులు వినతిపత్రం సమర్పించారు. అనంతరం డిపో మేనేజర్ కుమార్, మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, కంటమణి రమేష్ తదితరులను కలిసి ఈ ఆందోళన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రయాణికులు, స్థానిక పురజనులందరూ పార్టీలకు అతీతంగా తరలివచ్చి ఈ ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది నంబూరి శ్రీమన్నారాయణ, సామాజిక కార్యకర్త కే. సాంబయ్య, ఔట్‌సోర్సింగ్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ నక్కా వెంకటరత్నం, ఎలక్ట్రికల్ ప్లంబింగ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రొంగల హరీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి మరపట్ల శ్రీనివాస్, మెకానికల్ వర్కర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు బంగారు వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు



# శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం లో సువర్ణ పల్లకోత్సవం.

**మంత్రాలయం, ఆగస్టు 6 నీలగిరి వార్త**

మంత్రాలయం:ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం లో గురు రోజున శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం దివాన్ సుజయీంద్ర ఆచార్, బృందావనం అర్చకులు వేదవ్యాస స్వామి,సహాయ పీఆర్వో హోన్నళ్ళి వ్యాసరాజ్ ఆచార్ ఆధ్వర్యంలో మృత్తికా బృందావనాన్ని బంగారు పల్లకి లో ఉంచి అశేష జనవాహిని నడుమ, భాజా భజంత్రీల నడుమ, మంగళ వాయిద్యాల నడుమ, నమో రాఘవేంద్ర నామస్మరణతో శ్రీ మఠం ప్రాంగణంలో అంగరంగ వైభవంగా ఘనంగా ఊరేగించారు. ప్రవచన మండపంలో బంగారు పల్లకి సేవ చేయించిన భక్తుల పేరు,గోత్ర నామాల పై సంకల్ప పూజలు నిర్వహించారు.సేవ చేయించిన భక్తులకు విశేష దర్శన భాగ్యం కల్పించారు.వీరికి శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామీజి వారు శేష వస్త్రం, పుష్ప,ఫల, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం సహాయ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, ధార్మిక అధికారి శ్రీపతి స్వామి,శ్రీ మఠం పీఆర్వో పురాణిక్ అనంత స్వామి,సెక్యూరిటీ



ఇంచార్జ్ రమేష్ స్వామి, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్న ఏపీ టూరిజం చైర్మన్ డా. నుకసాని బాలాజీ

**మంత్రాలయం, ఆగస్టు 6 నీలగిరి వార్త**

మంత్రాలయం:తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డా.నుకసాని బాలాజీ గురువారం రోజున మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠాన్ని సందర్శించారు. ఆయనకు శ్రీ మఠం అధికారులు ప్రత్యేక దర్శన సదుపాయం కల్పించారు. ముందుగా గ్రామదేవత శ్రీ మాంచాలమ్మ దేవికి విశేష కుంకుమార్చన నిర్వహించి మంగళ హారతులు సమర్పించారు. అనంతరం రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని పూజలు చేశారు.ఈ సందర్భంగా పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామీజీని కలిసి మంత్రాలయం, పరిసర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి, భక్తులకు కల్పించాల్సిన సదుపాయాల గురించి చర్చించారు. అనంతరం పీఠాధిపతి డా. నుకసాని బాలాజీని రాఘవేంద్ర స్వామి జ్ఞాపిక, శాలువాతో సత్కరించి ఫలమంత్రాక్షతలు ఇచ్చి ఆశీర్వదించారు.ఆయన వెంట మంత్రాలయం టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ పవన్ కుమార్, మంత్రాలయం సీఐ. దస్తగిరి బాబు, ప్రోటోకాల్ కానిస్టేబుల్ రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# బిఎల్వోలకు పవర్ బ్యాంక్‌ల పంపిణీ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు:ఎన్నికల నిర్వహణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సమర్థవంతంగా ఉపయోగించే దిశగా అధికార యంత్రాగనం కీలక అడుగు వేసింది. కొవ్వూరు నియోజకవర్గ పరిధిలో పోలింగ్ బూత్ లలో విధులు నిర్వహించే బూత్ లెవెల్ ఆఫీసర్లు (బిఎల్వో), సూపర్వైజర్లు మరియు అసిస్టెంట్ ఎలక్షన్ అధికారుల కోసం పవర్ బ్యాంక్‌లను పంపిణీ చేశారు. కొవ్వూరు తహసిల్దార్ కార్యాలయంలో గురువారం , ఎన్నికల సంఘం కేటాయించిన మొత్తం 240 పవర్ బ్యాంకులను తహసిల్దార్ ఎం. దుర్గాప్రసాద్ స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా తహసిల్దార్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ... ప్రస్తుత ఎన్నికల ప్రక్రియలో టెక్నాలజీ వినియోగం పెరిగిందని బిఎల్వోలు నిరంతరం తమ మొబైల్ ఫోన్లు మరియు ట్యాబ్‌లను ఉపయోగిస్తూ ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితాలో మార్పులు-చేర్పులు, అలాగే వివిధ రకాల సర్వేలను ఆన్‌లైన్ ద్వారా నిర్వహిస్తున్నారని గుర్తుచేశారు. ఫీల్డ్ స్థాయిలో పనిచేసేటప్పుడు ఫోన్లకు ఛార్జింగ్ సమస్యలు తలెత్తి విధులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు ఈ పవర్ బ్యాంక్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన స్పష్టం చేశారు.



# పోచంపల్లి గ్రామంలో రూ.82 లక్షల సీఎంసీ నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం

**నీలగిరి వాం**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బహదూర్‌పల్లి 294వ డివిజన్ పరిధిలోని పోచంపల్లి గ్రామంలో ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి నుంచి రూ. 82 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు హాజరైన కొలన్ హన్మంత్ రెడ్డి అభివృద్ధి పనులను ప్రారంభించారు.

**మంజూరైన పనుల్లో:**

సురక్ష గ్రీన్ మెడోస్ రోడ్డు అభివృద్ధికి -- రూ. 20 లక్షలుగాయత్రీ ఇండస్ట్రీస్ 66 నుంచి హోలీ చైల్డ్ స్కూల్ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి -- రూ. 15 లక్షలు

మేడ్చల్ రోడరూ. 15 లక్షలు ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు. డివిజన్‌లోని ప్రతి కాలనీ, ప్రతి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ ప్రోటోకాల్ వైస్ చైర్మన్ బొంగునూరి కిశోర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మైసిగారి శ్రీనివాస్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ అమరం ముత్యం రెడ్డి, మాజీ సర్పంచ్ రామగౌడ్, కాంగ్రెస్



సీనియర్ నాయకులు సుధాకర్ గౌడ్, మాజీ వార్డు సభ్యుడు తిరుపతి రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ నాయకులు సదానంద్, కాలనీ నాయకులు కిషన్ రెడ్డి, ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీజేపీ అధ్యక్షులుగా గిరి వర్ధన్ రెడ్డి నియామకం

**నీలగిరి వార్త.:**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అధ్యక్షులుగా గిరి వర్ధన్ రెడ్డి నియమితులైన సందర్భంగా గురువారం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో–కన్వీనర్ రావుల శేషగిరి, ఓబీసీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు జేకే శేఖర్ యాదవ్, రచ్చ చక్రధర్, బీజేపీ యువ మోర్చా (బీజేవైఎం) నాయకులు రావుల పృథ్వీ, సౌరభ్, సాయికృష్ణ రెడ్డి, ఆర్థిక్ యాదవ్, భరత్, మంజునాథ్‌తో పాటు జిల్లా నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని గిరి వర్ధన్ రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన అధ్యక్షుల నాయకత్వంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో పార్టీ మరింత బలోపేతం కావాలని, ప్రజలకు మరింత చేరువై సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని నాయకులు ఆకాంక్షించారు.



## మేడ్చల్ మల్కాజ్‌గిరి అర్బన్ జిల్లా అధ్యక్షుడు గిరి వర్ధన్ రెడ్డికి ఘన సత్కారం

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 06, జనం కోసం:**

మేడ్చల్ మల్కాజ్‌గిరి అర్బన్ జిల్లా అధ్యక్షులుగా గిరి వర్ధన్ రెడ్డి ఎన్నికైన సందర్భంగా గురువారం కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ రంగా శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్‌గా ఎన్నికైన రంగా శ్రీనివాస్ గౌడ్‌ను జిల్లా అధ్యక్షులు గిరి వర్ధన్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ పార్టీ బలోపేతం, సంస్థాగత అభివృద్ధికి కలిసి పనిచేయాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అర్బన్ ప్రభారి నందనం దివాకర్, మేడ్చల్ జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు శేఖర్ యాదవ్, రాష్ట్ర బీజేపీ మాజీ కార్పొరేటర్ శేషగిరి, డివిజన్ అధ్యక్షులు బుర్ర మణికంఠ నారాయణ గౌడ్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు.



## జగద్గిరిగుట్ట సీఐ, ఎస్ఐలకు బోనాల జాతరకు ఆహ్వానం

**నీలగిరి వార్త.**

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మక్దూమ్ నగర్‌లో ఆదివారం జరగనున్న బోనాల పండుగ జాతరకు జగద్గిరిగుట్ట సీఐ సురేష్, ఎస్ఐలు శేఖర్, వినయ్ రెడ్డిలను నిర్వాహకులు గురువారం మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జాతర ఏర్పాట్లు, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, శాంతిభద్రతల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొలుకుల జైహింద్, సుధాకర్ రావు, విట్టల్ గౌడ్, రాజేష్, విఘ్నేష్, సంపత్ రెడ్డి, మైలారం రాజు తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్

**నీలగిరి వార్త.**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ భౌరంపేట్ సింహపురి కాలనీలో గురువారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎల్పీ విప్ కె.పీ. వివేకానంద ఆవిష్కరించారు. కాలనీ వాసులు అంజనీ కుమార్ యాదవ్, వేముల శ్రీనివాస్, దత్తాత్రేయ, శివారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. విగ్రహావిష్కరణ అనంతరం ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ ఆత్మకు ప్రతిరూపం. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన జీవితాంతం అలుపెరగని పోరాటం చేశారు. ఆయన ఆశయాలను కార్యరూపంలోకి తీసుకురావడంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం చారిత్రాత్మక పాత్ర పోషించింది. జయశంకర్ సార్ ఆశయాలు, కేసీఆర్ కృషి తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## గిరి వర్ధన్ రెడ్డికి అభినందనలు తెలిపిన బీజేపీ నాయకులు

**నీలగిరి వార్త.:**

మేడ్చల్ అర్బన్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా నియమితులైన దురేటి గిరి వర్ధన్ రెడ్డిని నియోజకవర్గ బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో మెద్చల్ అర్బన్ జిల్లాలో భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. పార్టీని విజయపథంలో ముందుకు నడిపిస్తూ, కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమైన నాయకత్వాన్ని అందించాలని కోరుకున్నారు. ఆయన నియామకాన్ని పురస్కరించుకుని పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. గిరి వర్ధన్ రెడ్డి పదవీకాలం విజయవంతంగా కొనసాగి, పార్టీ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీజేపీ నాయకురాలు ఝాన్సీ, మాజీ మహిళా మోర్చా అధ్యక్షురాలు నాగమణి, రమేష్ వేముల, పులి బలరాం, నల్ల జై శంకర్ గౌడ్, కీర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొని డి. గిరి వర్ధన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త.**

కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ గురువారం అపురూప కాలనీలోని శ్రీ సాయిబాబా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయిబాబా వారి దర్శనం చేసుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, సాయిబాబా ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో సంతోషంగా జీవించాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. తదనంతరం బొబ్బ ప్రసాద్ నివాసంలో ఏర్పాటు చేసిన తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొన్న శ్రీశైలం గౌడ్, స్థానికులతో ఆప్యాయంగా ముచ్చటించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుబ్బల వెంకటరమణ, బొబ్బ ప్రసాద్, నాగ శిరోమణి, గోపాల్ రెడ్డి, కుంచె కృష్ణమూర్తి, మల్లేష్ గౌడ్, కొండలరావు, అంజిరెడ్డి, వినయ్ రెడ్డి, పాటిల్, వాణి, నాగలక్ష్మి, వనిత, రంగనాథ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు సాయి జన్మదిన వేడుకలు

**నీలగిరి వార్త**

గాజులరామారం డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ సాయి జన్మదినం సందర్భంగా గురువారం పలువురు పార్టీ నాయకులు ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డివిజన్ సీనియర్ నాయకులు విజయ్ రామ్ రెడ్డి, అడ్వకేట్ కమలాకర్, తార సింగ్, చిన్న చౌదరి, శివ నాయక్, భాస్కర్ ముదిరాజు, ప్రసాద్, తౌర్య నాయక్ తదితరులు తెలంగాణ సాయిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన పార్టీతో పాటు ప్రజా సేవలో మరిన్ని విజయాలు సాధించాలని కోరుతూ తమ శుభాకాంక్షలు తెలియజేశారు.



## కీర్తిశేషులు ప్రజాకవి గద్దర్‌కు మరణం లేదు - బడుగు, బలహీన వర్గాల ఆశయ సాధన కోసం పని చేద్దాం గూడ ఐలయ్య గౌడ్

**నీలగిరి వార్త.**

ప్రజాకవి, విప్లవ గాయకుడు గద్దర్ వర్ధంతి సందర్భంగా రోడామేస్త్రి నగర్ డివిజన్ మద్దుమ్‌నగర్‌లోని మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. గద్దర్ 2023 ఆగస్టు 6న కన్నుమూశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, ఐఎన్‌టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షుడు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ, ప్రజాకవి గద్దర్‌కు మరణం లేదని, ఆయన పాటలు, ఆశయాలు చిరస్థాయిగా ప్రజల్లో నిలిచిపోతాయని అన్నారు. ఆరు దశాబ్దాల పాటు ప్రజలతో మమేకమై నక్సల్బరీ ఉద్యమం, తెలంగాణ ఉద్యమం, దళిత–బహుజన ఉద్యమాలు, ప్రజాస్వామ్య హక్కుల కోసం తన గళాన్ని ఆయుధంగా మార్చి ప్రజా చైతన్యాన్ని రగిలించిన మహనీయుడు గద్దర్ అని కొనియాడారు. సామాజిక నాకు చేరవేసేలా ఆయన జీవిత విశేషాలను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బుధాల అమర్ బాబు మాట్లాడుతూ, గద్దర్ వారసత్వాన్ని ఆయన కుమార్తె వెన్నెల ముందుకు తీసుకెళ్తున్నారని, ప్రజా చైతన్య దిశగా ప్రతి ఒక్కరూ గద్దర్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ, కాంగ్రెస్ నాయకులు యాదగిరి, బండి యాదగిరి, శేఖర్, జయమ్మ, బి. ఆనంద్ బాబు తదితరులు పాల్గొని గద్దర్‌కు ఘన నివాళులర్పించారు.



## ఆషాడ మాస బోనాల సందర్భంగా పలు గ్రామదేవతల ఆలయాలలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు .

**నీలగిరి వార్త.**

ఆషాడ మాస బోనాల మహోత్సవాల సందర్భంగా రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మూసాపేట్ డివిజన్ పరిధిలోని పలు గ్రామదేవతల ఆలయాలను ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాలలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, మొక్కులు సమర్పించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగ ప్రతి ఒక్కరిలో భక్తి, ఐకమత్య భావాలను పెంపొందిస్తుందని అన్నారు. గ్రామదేవతల ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అలాగే రాష్ట్రంలో ప్రజలందరికీ సుభిక్షం చేకూరాలని, యువతకు ఉపాధి అవకాశాలు పెరగాలని, రైతులు, కార్మికులు, మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఆలయ కమిటీ సభ్యులు, ముసపెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, బిజెపి సీనియర్ నాయకులు ఐలయ్య యాదవ్, మల్లేష్ గౌడ్, తూమ్ శైలేష్, అత్తికారి మల్లేష్, సతీష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శేఖర్ గుప్తా, జీవన్, నర్సింగ్,ఈ.సాయి,రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## వివేకానంద నగర్ లో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఘన నివాళి.

**నీలగిరి వార్త.**

ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా మాధవరం నగర్ కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాధవరం రంగాంవు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి, ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కర్ రావు, మాచర్ల భద్రయ్య, ఆంజనేయులు, మధు, రవీందర్ రావు, రమేష్ ,వెంకట్ రెడ్డి, యశ్వంత్, కొండలరావు, సతీష్ కుమార్, శ్రీనివాస్ సాగర్, బాబు, వాసు, జగదీష్ ,వెంకన్న, శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, సతీష్, మల్లయ్య ,రాజు,శ్రీధర్ రావు, కుమార్ యాదవ్, రమేష్ ,విజయ్ సాగర్, మాధవి రెడ్డి, రాధిక, అనిత, కరుణ, తదితరులు పాల్గొన్నారు.




## మేడ్చల-మల్కాజిగిరి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షులుగా నియమితులైన గిరివర్ధన్ రెడ్డికి శుభాకాంక్షలు

**నీలగిరి వార్త.**

మేడ్చల్––మల్కాజిగిరి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షులుగా నియమితులైన గిరివర్ధన్ రెడ్డి ని గురువారం వారి నివాసంలో బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా నగర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు దేవర రమేష్, మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ చేనేత సెల్ నాయకులు కంది శ్రీరాములు, బీజేపీ గిరిజన మోర్చా అసెంబ్లీ కన్వీనర్ అంగడి మల్లేష్, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు వల్లూరి యాదగిరి, ప్రేమ్, నరసింహతో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన అధ్యక్షుడికి తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గిరివర్ధన్ రెడ్డి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.



## 16వ డివిజన్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన.
### ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి బల్దియా కమిషనర్ టి.వెంకన్న.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బల్దియా పరిధి 16 వ డివిజన్ లోని కట్టమల్లన్న గుడి ప్రాంతం లో మున్సిపల్ సాధారణ నిధులు రూ.70 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు, 15,17 డివిజన్ ల పరిధి లోని గొర్రెకుంట దూపకుంట ప్రాంతాల్లో జనరల్ ఫండ్ నిధులు రూ.72 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ బ్యాలెన్స్ పనులకు,17 వ డివిజన్ పరిధి లోని గాడిపల్లి, వసంతపూర్ ధూపకుంట ప్రాంతాల్లో నిర్మించతలపెట్టిన సి సి రోడ్డు,డ్రైనేజీ పనులకు బుధవారం బల్దియా కమిషనర్ టి.వెంకన్న తో కలిసి శంకుస్థాపన చేసిన పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఈ కార్యక్రమం లోమాజీ నగర మేయర్ గుండు సుధారాణి బల్దియా సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ రమేష్, కోటి తండ్రి మృతికి సంతాపం తెలిపిన.
### రామ్‌కీ విల్లా ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ కాంగ్రెస్ నాయకులు, రామ్‌కీ వాస్తవ్యులు శ్రీ నల్లగొండ రమేష్ కోటి తండ్రి మృతిపట్ల రామ్‌కీ విల్లా ఓనర్స్ అసోసియేషన్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు .దివంగతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జనరల్ సెక్రటరీ బేతి అశోక్ బాబు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కోశాధికారి హనుమంతరావు, కోరే వెంకటస్వామి, రాము, సోమేశ్వర రెడ్డి, యాకూబ్ రెడ్డి, ప్రభాకర్, శ్రీనివాస్, రాంబాబు, సదానందం తో పాటు కమిటీ సభ్యులు తిమ్మాపురం గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారు దివంగతులకు నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు



## ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన.
### బిజెపి జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా బుధవారం బిజెపి జిల్లా సీనియర్ నాయకులు గందె నవీన్ ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు 28వ డివిజన్లోని విశ్వకర్మ వీధి లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ఈ జయంతి వేడుకలకి బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ గారు ముఖ్యఅతిథిగా హాజరై విశ్వకర్మ వీధి జంక్షన్ వద్ద గల జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్ మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి సిద్ధాంతకర్తగా, ఆలోచనాపరుడిగా "తెలంగాణ పితామహుడు"గా పేరుగాంచారని,తన జీవితాంతం తెలంగాణ ఆత్మగౌరవం, ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతపై ప్రజలను చైతన్యపరచడానికి ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా ఎనలేని కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ సా,జిల్లా ఉపాధ్యక్షులు గడల కుమార్, కనుకుంట్ల రంజిత్ బిజెపి శీఎిషె మోర్చా జిల్లా అధ్యక్షులు కూచన క్రాంతి కుమార్, గ్రేటర్ వరంగల్ పట్టణ స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి కట్ట రాజేందర్,,వర్కింగ్ ప్రెసిడెంట్ కందుకూరి చంద్రసేన, సంఘ సభ్యులు వంగళ బ్రహ్మానందం, కందుకూరి శ్రీధర్, రాజు, సామాజికవేత్త బండ్ల సురేందర్ శివనగర్ బిజెపి మండల అధ్యక్షులు ఎండి రఫీ, నాయకులు అకేన సాగర్, వంగల శ్రీనివాస్, చింతంమహేందర్, కూచన మహోన్నత్, హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, రీఫిల్ సబ్సిడీ, గ్యాస్ వినియోగ పరిస్థితులపై. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని పేద కుటుంబాలకు అందుతున్న ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, రీఫిల్ సబ్సిడీ, గ్యాస్ వినియోగ పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వాన్ని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. గత మూడేళ్లలో వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఎన్ని ఉజ్వల కనెక్షన్లు ఇచ్చారు? పేద కుటుంబాలు గ్యాస్ సిలిండర్లను నిరంతరం వినియోగించేలా రీఫిల్ ధరలను అందుబాటులో ఉంచేందుకు కేంద్రం తీసుకున్న చర్యలు ఏమిటి? అనే అంశాలపై వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వాన్ని వివరణ కోరారు. ఈమేరకు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ సహాయ మంత్రి సురేష్ గోపీ లిఖితపూర్వక సమాధానం ఇస్తూ వరంగల్ పార్లమెంట్ పరిధిలో 2026 జూలై 1 నాటికి 1.22 లక్షల ప్రధానమంత్రి ఉజ్వల యోజన (గ్రామీణ్) గ్యాస్ కనెక్షన్లు ఉన్నట్లు వెల్లడించారు. 2023-24లో 2,928, 2024-25లో 84, 2025-26లో 2,835 కనెక్షన్లు మంజూరు చేసినట్లు కేంద్రం తెలిపింది. జిల్లాల వారీగా జనగామలో 1,825, హనుమకొండలో 1,359, వరంగల్‌లో 760, జయశంకర్ భూపాలపల్లిలో 1,903 కనెక్షన్లు గత మూడేళ్లలో విడుదలైనట్లు వివరించింది. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ పేద మహిళల జీవన నాణ్యతను మెరుగుపర్చేందుకు ఉజ్వల పథకం ఎంత కీలకమైనా, కనెక్షన్ ఇచ్చినంత మాత్రాన లక్ష్యం నెరవేరినట్లు కాదని అన్నారు. ప్రతి పేద కుటుంబం ఆర్థిక ఇబ్బందులు లేకుండా గ్యాస్ సిలిండర్‌ను క్రమం తప్పకుండా రీఫిల్ చేసుకునే పరిస్థితులు కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు.



వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఇంకా అర్హులైన కుటుంబాలు మిగలకుండా ఉజ్వల కనెక్షన్లు ఇవ్వాలని, రీఫిల్ సబ్సిడీని కొనసాగించడంతో పాటు అవసరమైతే మరింత పెంచాలని కేంద్రాన్ని కోరారు.

## ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన.
### డిసిసి అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక, ఉద్యమ సిద్ధాంతకర్త, మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా నేడు 15వ, 16వ డివిజన్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గొర్రెకుంట క్రాస్ రోడ్డు లోని ఆచార్య కొత్తపల్లి జయశంకర్ గారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ఆచార్య జయశంకర్ అందించిన సిద్ధాంతపరమైన దిశానిర్దేశం, చేసిన త్యాగాలు, ప్రజల్లో చైతన్యం కల్పించిన కృషి చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రపంచానికి తెలియజేస్తూ, రాష్ట్ర సాధనే లక్ష్యంగా జీవితాంతం అహర్నిశలు శ్రమించిన మహోన్నత వ్యక్తి ఆచార్య జయశంకర్ గారని కొనియాడారు. తెలంగాణ యువత, విద్యార్థులు ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి, రాష్ట్ర ప్రగతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన చూపిన మార్గం, విలువలు భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శులు సంపత్, సంతోష్, 15వ డివిజన్ అధ్యక్షుడు కందుగుల అశోక్,



శ్రీనివాస్, పద్మ, డెబోరా, కవిత 15వ, 16వ డివిజన్ల నాయకులు కార్యకర్తలు, మహిళలు, యూత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలంగాణ సాయి జన్మదిన వేడుకలు
### ముఖ్య అతిథిగా పాల్గొన్న బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

నీలగిరి వార్త.:

గాజులరామారం డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ సాయి జన్మదిన వేడుకలు గురువారం మల్లారెడ్డి నగర్‌లోని వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ తెలంగాణ సాయితో కేక్ కట్ చేయించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రజా సేవలో మరింత చురుకుగా పాల్గొంటూ ప్రజల ఆదరణ పొందాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయ...,

6/8/2026ది ం91 98495 04322: ప్రజాసమస్యలను పరిష్కరించలేని ప్రభుత్వాలు గద్దె దిగాలి: సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేశ్వర్‌కుత్బుల్లాపూర్, ఆగస్టు 06, జనం కోసం: దేశవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ, ప్రభుత్వ మార్పు అవసరమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేశ్వర్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ, సిపిఐ చేపట్టిన ప్రచార యాత్రను గురువారం కుత్బుల్లాపూర్ మండలంలోని జగద్గిరిగుట్టలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏసు రత్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర్ మాట్లాడుతూ, అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గినప్పటికీ దేశంలో ఇంధన ధరలను తగ్గించకుండా ప్రజలపై అదనపు భారం మోపుతున్నారని విమర్శించారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి, ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరిచి ఉద్యోగ అవకాశాలను తగ్గించారని ఆరోపించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారిని దేశద్రోహులుగా చిత్రీకరిస్తున్నారని, ప్రజలకు అవసరమైన మౌలిక సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని అన్నారు. అలాగే ఎన్నికల సమయంలో



ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, పన్నుల రూపంలో ప్రజలపై అధిక భారం మోపిందని విమర్శించారు. దేశంలో మార్పు కోసం సిపిఐ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న నిర్వహించే "చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జగద్గిరిగుట్ట సిపిఐ కార్యాలయం నుంచి ప్రారంభమైన ప్రచార యాత్ర దేవమ్మ బస్తీ, బీరప్ప నగర్ ప్రాంతాల్లో కొనసాగి ముగిసింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు హైమావతి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు నరసింహారెడ్డి, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, యువజన నాయకులు కీర్తి, శ్రీకాంత్, వంశీ, పార్టీ నాయకులు నరసయ్య, బక్కరి మల్లేష్, శ్రీనివాస్ చారి, నగేష్ చారి, బాల నర్సయ్య, సాగర్, దీప, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలే తెలంగాణ అభివృద్ధికి మార్గదర్శకం... బండి రమేష్

నీలగిరి వార్త.

తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాంతం అంకితభావంతో పోరాడిన మహనీయుడు, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మూసాపేట్ ఆంజనేయ నగర్‌లో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి శబండి రమేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి సిద్ధాంతపరమైన బలాన్ని అందించి, ప్రజల్లో ఆత్మగౌరవం, స్వాభిమానాన్ని పెంపొందించిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకరని కొనియాడారు. మలిదశ తెలంగాణ ఉద్యమానికి బీజం వేసి, గ్రామం నుంచి నగరం వరకు ప్రతి తెలంగాణవాసి హృదయంలో ఉద్యమ జ్వాలను రగిలించిన మహనీయుడిగా ఆయన తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా చివరి శ్వాస వరకు అవిశ్రాంతంగా శ్రమించిన జయశంకర్ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన కలలుగన్న సమానత్వ తెలంగాణను నిర్మించడం, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని బండి రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశాల్, సంతోష్, గోవింద్, బాలరాజు, నర్సింగరావు, ప్రభాకర్, సలీం, లక్ష్మీనారాయణ, యాదగిరి, ప్రకాష్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన .

### వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

జిల్లా గ్రంథాలయ సంస్థ వరంగల్‌లో సిద్ధాంత కర్త, విద్యావేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ 92వ జన్మదిన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ స్వర్గీయ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ మాట్లాడుతూ తొలి మలి దశ తెలంగాణ ఉద్యమానికి దిశా నిర్దేశం చేసిన మహనీయులు అని కొనియాడారు. ఆయన ఆశయాలని, సిద్ధాంతాలను ముందుకు తీసుకు వెళ్ళాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు ఆయన తెలంగాణకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ వరంగల్ కార్యదర్శి పి. బుగ్గారెడ్డి , చిన్నబాబు, సిబ్బంది పాల్గొన్నారు 24వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు మబ్బు ప్రవీణ్, కురుమిళ్ళ సంపత్, సందెల లాజర్ ఉన్నం శ్యామ్, గోపరాజు, కిరణ్, భూర సురేష్, అరుణ్, ప్రభు, అశోక్, చింటు, మనోజ్, సతీష్, సాందీప్ రాజు, సర్దార్ జస్వీర్ సింగ్ , బజరంగ్ సింగ్, దౌడు నాగరాజ్, , జన్ను శ్యామ్ , బల్ల సదానందం , అరుణ, లలిత, రజిత,పాఠకులు మొదలగు వారు పాల్గొన్నారు.



## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న.

### గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ శ్రీ ప్రసిద్ధ భద్రకాళి దేవాలయమును గురువారం బల్దియా కమిషనర్ వెంకన్న దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శాస్త్రోత్రంగా ఆహ్వానం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి బల్దియా కమిషనర్ కు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## ఆషాడ బోనాల పండుగ జాతర మహోత్సవంలో పాల్గొన్న జనసేన నేత ప్రేమ కుమార్...

**నీలగిరి వార్త.**

కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ లోని పలు దేవాలయల కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎం.ఎల్.ఏ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఆషాడ బోనాల సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి, శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లి, శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయాలలో జరిగిన ప్రత్యేక పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవార్ల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ ప్రత్యేక పూజలలో జనసేన నాయకులు కొల్లా శంకర్, పండుగ సూర్య తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయిలో యూనివర్సల్ స్కూల్ విద్యార్థి

**నీలగిరి వార్త..**

పాలకుర్తి మండలం కన్నాల జీడి నగర్ యూనివర్సిటీ పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పెద్దపెల్లి జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 2వ తేదీన ఎన్ టి పి సి జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో యూనివర్సిల్ స్కూల్ కి చెందిన విద్యార్థి గుండా అనురాగ్ 200 మీటర్ల రన్ లో మొదటి స్థానంగా నిలిచాడు., ఈనెల 7వ తేదీన హనుమకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు కల్వల సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మొహమ్మద్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ అఫ్జల్ విద్యార్థులని అభినందించారు..



## ఆచార్య జయశంకర్ ఆశయాలు స్ఫూర్తిగా పనిచేయాలి.

### జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న.

### జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కమిషనర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తెలంగాణ సిద్ధాంతకర్త, మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 93వ జయంతి సందర్భంగా బుధవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న పాల్గొని ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు జయశంకర్ చేసిన సేవలు, ఆయన ఆశయాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఈసంపల్లి జోనా, ఎస్ఈ రాజ్‌కుమార్, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, సీహెచ్ఓ లక్ష్మారెడ్డి, ఉప కమిషనర్లు బిర్రు శ్రీనివాస్, ప్రసన్నరాణి, సమ్మయ్య, కార్యదర్శి అనిల్ బాబు, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, అకౌంట్స్ అధికారి శివ లింగం, సూపరింటెండెంట్ బాకం సంతోష్, అన్ని విభాగాల సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు.



## ఆర్ట్స్ కళాశాలలో జయశంకర్ జయంతి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ జాతిపిత డాక్టర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి డాక్టర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు డాక్టర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడిగా ఆయన నిలిచారని అన్నారు. విద్యార్థులు ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రెహమాన్ మాట్లాడుతూ, జయశంకర్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ జయశంకర్‌కు ఘనంగా నివాళులర్పించారు.




## 29వ డివిజన్లో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ 92వ జయంతి వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలోని 29 డివిజన్ రామన్నపేట రాజీవ్ గాంధీ కూడలి వద్ద బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్ గారి ఆధ్వర్యంలో తెలంగాణ జాతిపిత ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించడం జరిగింది, హడహాక్ సభ్యులు తాళ్లపల్లి రమేష్ గౌడ్ విచ్చేసి మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ ఆత్మగౌరవం, స్వరాష్ట్ర సాధన కోసం జీవితాంతం త్యాగం చేసిన మహోన్నత మహనీయులు అని కొనియాడారు తన రచనల ద్వారా తెలంగాణ రాష్ట్రం మార్గం సుగమయిందని అన్నారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాచర్ల రాము, మాజీ డివిజన్ అధ్యక్షులు గట్టు చందు గౌడ్, డివిజన్ ఉపాధ్యక్షులు పూజారి కుమారస్వామి, నాయకులు పూజారి సారంగం, సూరం గోపి, రాచర్ల లక్ష్మణ్, గొర్రె అరుణ్, మైదామ్ కరుణాకర్, ఎల్తూరి అనిల్, యాదగిరి, రాజేష్, పాల్గొన్నారు.



## ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ 92వ జయంతిని ఘనంగా నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు

**నీలగిరి వార్త.**

తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ 92వ జయంతి సందర్భంగా గురువారం జగద్గిరిగుట్ట డివిజన్‌లో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగద్గిరిగుట్ట డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రుద్ర అశోక్ హాజరై, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మానంద చారి, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు జయకృష్ణ, హనుమంత్ రావు, స్టార్లిన్, సంతోష్, ప్రసాద్ తదితరులు పాల్గొని జయశంకర్ సార్‌కు ఘనంగా నివాళులర్పించారు.

## శ్రీ సాయి నగర్ కాలనీలో జయశంకర్ విగ్రహానికి నివాళులర్పించిన.

### పలు కాలనీల అధ్యక్షులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

జయశంకర్ జయంతి సందర్భంగా రంగసాయిపేట కాలనీలా డెవలప్మెంట్ సొసైటీ గౌరవ అధ్యక్షులు రామానుజన్ జగదీశ్వర్ స్వామి ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీల అధ్యక్షులు కర్నె రవీందర్ కాలనీ కార్యదర్శి రమేష్ అసోసియేట్ అధ్యక్షులు మెంతుల వెంకటేశ్వర్లు తెలంగాణ కాలనీ అధ్యక్షులు ఎల్లయ్య, ఎం కె నగర్ రాకేష్ వెంకటేశ్వర్ల, కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, నరసింహ చారి, మురళి కృష్ణమూర్తి,దాస్యం నారాయణస్వామి, రవి, పి శ్రీనివాసులు, ఆర్ క్రీస్తు కుమార్, ఎన్ కొమురవెల్లి యాదవ్ , భీమయ్య వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.





## ఆర్ట్ కళాశాలలో గోరింటాకు ప్రాముఖ్యత కార్యక్రమం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం, సాంస్కృతిక కమిటీ ఆధ్వర్యంలో "గోరింటాకు ప్రాముఖ్యత" కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. జ్యోతి ముఖ్య అతిథిగా పాల్గొని గోరింటాకు భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలిచిందని, సంప్రదాయ విలువలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గోరింటాకు ఆరోగ్యపరంగానూ ప్రయోజనకరమని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఉత్సాహంగా గోరింటాకు అలంకరించుకోగా, విద్యార్థులు ఆసక్తిగా కార్యక్రమంలో పాల్గొన్నారు. భారతీయ సంప్రదాయాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడంలో ఈ కార్యక్రమం దోహదపడిందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాధికారులు, డాక్టర్ శ్రీదేవి, శ్రీలత, సాంస్కృతిక కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పరిపాలన భవనం నిర్మాణ పనులను వేగవంతం చేయాలి.

### జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న గురువారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న పరిపాలన భవన పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పరిపాలన భవనం బ్లాక్--సీ నిర్మాణం వల్ల ప్రభావితమవుతున్న మ్యూజియం ప్రహరీ గోడ భాగాన్ని పరిశీలించి, అవసరమైన చర్యలపై అధికారులతో చర్చించారు. మ్యూజియం ప్రాంగణంలో ఉన్న శిల్పాలను పురావస్తు శాఖ ద్వారా సురక్షితంగా తగిన ప్రదేశానికి తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కమిషనర్ వెంట సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రోజా, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.



# కొదురుపాక అంగన్వాడీ కేంద్రంలలో తల్లి పాల వారోత్సవాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ నిర్మల ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోకకొదురుపాక అంగన్వాడీ కేంద్రంలలో ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య ఆధ్వర్యంలో సూపర్వైజర్ నిర్మల తల్లి పాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది ప్రసవం ఐన గంట లోపు తల్లి పాలు పట్టడం ద్వారా బిడ్డ లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది తల్లి పాలలో అనేక పోషకాలు ఉంటాయి తల్లి కనీసం బిడ్డకు రెండు సంవత్సరాల వరకు పాలు పట్టడం వలన తల్లి కి రొమ్ము కాన్సర్ రాకుండా ఉంటుంది గర్భశయం సాధారణ స్థితి కి రావడానికి సహాయ పడుతుంది అని గర్భిణీ లకు తల్లి పాలపై అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమం లో సర్పంచ్ కత్తెరేపాక మంజుల సుధాకర్ ఉపసర్పంచ్ వార్డ్ సబ్యులు అంగన్వాడీ టీచర్లు పద్మ చంద్రకళ లక్ష్మీ సూర్య పిల్లలు ఆయాలు గర్భిణీలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.





# కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆచార్య ప్రొ. కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసి, తెలంగాణ ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఆచార్య ప్రొ. కొత్తపల్లి జయశంకర్ అని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ పేర్కొన్నారు.ఆచార్య ప్రొ. కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ పోలీస్ అధికారులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి సిద్ధాంతకర్తగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.

ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను దేశ, విదేశాల్లో చాటి చెబుతూ ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడని కొనియాడారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమై, స్ఫూర్తిదాయకంగా నిలిచిందని పేర్కొన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన, ప్రజా విశ్వాసాన్ని పెంపొందించే పోలీసింగ్ అందించాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కే. నరసింహారెడ్డి, డీఎస్పీ గట్టు మల్లు, సీఐ సంపత్, ఆర్ఐలు సంతోష్ కుమార్, నవీన్ కుమార్, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, మినిస్టీరియల్ సిబ్బంది, కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.







# బలవంతపు వసూళ్లకు దోపిడీకి పాల్పడ్డ రౌడీషీటర్ పై పిడి యాక్ట్ అమలు

**వరుస నేరాలతో ప్రజలను భయందోళనలకు గురిచేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న రౌడీ షీటర్/ గూండాపై జిల్లా కలెక్టర్ డిటెన్షన్ ఉత్తర్వులు**

**జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ బలవంతపు వసూళ్లు, క్రిమినల్ బెదిరింపులకు పాల్పడుతున్న రౌడీషీటర్ కాట్యాడ బాపురావు అలియాస్ బాపురావు, వజ్జేపల్లి గ్రామం, సదాశివనగర్ మండలానికి చెందిన వ్యక్తిపై తెలంగాణ ప్రమాదకర కార్యకలాపాల నిరోధక చట్టం--1986 ) కింద జిల్లా కలెక్టర్ ఁ జిల్లా మేజిస్ట్రేట్ ఆశిష్ సంగ్వాన్, ఐఏఎస్ డిటెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు.నిందితుడు గతంలో కూడా పలు క్రిమినల్ కేసుల్లో నిందితుడిగా ఉండగా, ఇటీవల దేవన్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన దోపిడీ కేసు, గాంధారి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన రెండు ఎక్స్‌టార్షన్, క్రిమినల్ బెదిరింపుల కేసుల్లో అతడు కీలక నిందితుడుగా ఉన్నాడు. ప్రజలను బెదిరించి అక్రమంగా డబ్బులు వసూలు చేయడం, జర్నలిస్టు పేరుతో భయాందోళనలు సృష్టించడం, దోపిడీలకు పాల్పడినటువంటి వంటి చర్యలతో ప్రజా శాంతిభద్రతలకు తీవ్ర విఘాతం కలిగించినందున అతనిపై పిడి యాక్ట్ అమలు చేశారు.



ప్రస్తుతం నిందితుడు న్యాయపరమైన నిర్బంధంలో ఉండగా, జిల్లా కలెక్టర్ జారీ చేసిన డిటెన్షన్ ఉత్తర్వులను సంబంధిత అధికారులు నిజామాబాద్ సెంట్రల్ జైలులో అందజేశారు.

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ మాట్లాడుతూ, ప్రజల్లో భయం, అభద్రత సృష్టించే దోపిడీలు, బలవంతపు వసూళ్లు, క్రిమినల్ బెదిరింపులు వంటి తీవ్రమైన నేరాలకు పాల్పడే వ్యక్తులపై సాధారణ చట్టాలతో పాటు అవసరమైతే పిడి యాక్ట్‌ను కూడా కఠినంగా అమలు చేస్తామని తెలిపారు. ప్రజా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే సంఘ వ్యతిరేక శక్తులపై కామారెడ్డి జిల్లా పోలీసులు ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు కొనసాగిస్తారని స్పష్టం చేశారు.

# రుద్రంగి గ్రామంలో అంగన్వాడీ ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

హ్యాండ్ వాష్ పై అవగహన మీ ఆరోగ్యం మీ చేతుల్లో ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఆశావర్కర్లు అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో హ్యాండ్ వాష్ పై అవగాహన కలిపించారు.ముఖ్య అతిథిగా సర్పంచ్ గండి నారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా హ్యాండ్ వస్ లో ఏడూ రకాలు ఉంటాయని చిన్న పిల్లలతో పాటు గ్రామ ప్రజలు కుడ హ్యాండ్ వాష్ అనగా చేతులు శుభ్రంగా కడుక్కొని పరిశుభ్రంగా ఉండాలని కోరారు.ఇంటిదగ్గర కానీ పాఠశాలలో కానీ తప్పని సరిగా హ్యాండ్ వాష్ చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు హ్యాండ్ వాష్ చేయకుండా ఆహారం తీసుకోవడం వల్ల క్రిములు మన శరీరంలోకి వెళ్లడం వల్ల అనారోగ్యం బారిన పడతామని కాబట్టి ప్రతి ఒక్కరు హ్యాండ్ వష్ చేసుకోవాలని కోరారు.మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు గసికంటి ప్రేమల రాజు,దయ్యాల రాణి సాగర్ గుగ్గిళ్ల పావని వెంకటేష్,ద్యావల రవి,పుదరి మహిపాల్,ఆలయ చైర్మన్ సామ మోహన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి గడ్డం శ్రీనివాస్,కార్యదర్శి స్వామి కరోబర్ రాజేశం తదితరులు పాల్గొన్నారు.






# నిజాయితీ,నిరాడంబర జీవనానికి ఆదర్శం

**ప్రొఫెసర్ జయశంకర్**

**టాస్క్ జిల్లా కన్వీనర్ డాక్టర్ బాలు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా తెలంగాణ అధ్యయన సమాలోచన కేంద్రం (టాస్క్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆరోజు శ్రీనివాస్ సూచనల మేరకు జయశంకర్ సార్ వారసత్వం - నేటి తరం బాధ్యత అనే అంశంపై వ్యాసరచన కార్యక్రమాన్ని కర్షక్ బి.ఎడ్ కళాశాలలో నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టాస్క్ జిల్లా కన్వీనర్ డాక్టర్ బాలు మాట్లాడుతూ తెలంగాణ వాదాన్ని బలంగా వినిపించి గ్రామస్థాయిలో వ్యాపింపజేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని,నిజాయితీ,నిరాడంబర జీవితానికి ఆదర్శం అని అన్నారు.తెలంగాణ సమస్యల పైన విద్యార్థులు ప్రశ్నించడానికి సిద్ధంగా ఉండాలని,తెలంగాణ కోసం అసలు బాసిన అమరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుతెరగాలని అన్నారు.నీళ్లు, నిధులు, నియామకాలను సాధించుకోవడానికి అవసరమైతే ఉద్యమ బాట పట్టడానికి సిద్ధం అవ్వాలని అన్నారు.సిరి చందన(ప్రధమ బహుమతి)విజన్ జూనియర్ కాలేజ్,పర్వాన (ద్వితీయ బహుమతి) సాందీపని డిగ్రీ కాలేజ్, జీవిత (తృతీయ బహుమతి),కన్సోలేషన్ బహుమతులు శ్రీలిక,దీర్ఘ లకు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహుమతులను



అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, కోశాధికారి కస్వ వెంకన్న,విజన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్ గౌడ్,సీనియర్ అధ్యాపకులు విజయ రామరాజు,టాస్క్ సభ్యులు కొంక దేవేందర్,కిషన్, బీమగౌడ్,ప్రశాంత్ లు పాల్గొనడం జరిగింది.

# వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో ఆచార్య ప్రొ.కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తెలంగాణా సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ –ఎస్ ఐ వెంకట్రాజం

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో ప్రొఫెసర్ జయశంకర్ గారి జయంతి సందర్భంగా వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం ఆయన చిత్ర పటానికి పోలీస్ సిబ్బందితో కలసి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా ఎస్ ఐ వెంకట్రాజం మాట్లాడుతూ.. సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిచెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్ బాపు రెడ్డి,శంకర్ కానిస్టేబుల్ లు నరహరి రాజశేఖర్,సంతూ,లతీఫ్, వినయ్, దేవరాజం హోమ్ గార్డ్ ఇలియాస్ పాల్గొన్నారు..



# శ్రీ రాజరాజేశ్వర కార్పెంటర్ సొసైటీ ఆధ్వర్యంలో జయశంకర్ 92 వ జయంతి వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

**వేములవాడ అధ్యక్షుడు దర్శనల రాములు**

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి సనుగుల సత్యం ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో శ్రీ రాజరాజేశ్వర కార్పెంటర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు తెలంగాణలో మలి దశ ఉద్యమంలో ప్రత్యేక పాత్ర పోషించిన ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర చాలా విలువైనదని సొసైటీ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో సొసైటీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి సనుగుల సత్యం చారి వేములవాడ రాజేశ్వర సొసైటీ అధ్యక్షుడు దర్శనాల రాములు వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు చందనం రవీందర్ చారి గౌరవ అధ్యక్షులు ఇల్లంతకుంట గణేష్ కసర్ల కరుణాకర్ సంకోజి రామలింగం దర్శనాల రాజు వేములవాడ వీరచారి శ్రీరాముల రమేష్ కసర్ల రాజేశం సనుగుల రవి చంద్రగిరి నాగరాజు వేములవాడ ఆంజనేయులు యశోద మురళి తదితరులు సంఘం కార్యవర్గం సభ్యులు



# ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి





## జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను ఆచరణలో పెట్టి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు.

గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం నిరంతర పోరాటం చేసిన గొప్ప మేధావి, విద్యావేత్త, ఉద్యమకారుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. సమాజ అభివృద్ధి, విద్యా వికాసం, సామాజిక న్యాయం, ప్రాంతీయ సమానత్వం కోసం ఆచార్య జయశంకర్ చేసిన సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని కలెక్టర్ తెలిపారు. వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనబెట్టి ప్రజల ఆకాంక్షల సాధనకే తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తిత్వమని కొనియాడారు. ఆచార్య జయశంకర్ చూపిన మార్గంలో నడుస్తూ ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రతి ప్రభుత్వ ఉద్యోగి అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, జిల్లా రెవెన్యూ అధికారి పాండు, బిసి వెల్ఫేర్ నరసయ్య. టీఎన్జీవో అధ్యక్షుడు నారాల వెంకట్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ఫిజియో అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి. సెక్రటరీ సాయి రెడ్డి. జిల్లా అధికారులు, వివిధ శాఖల అధిపతులు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత గ్రామాలే ఆరోగ్యకర సమాజానికి పునాది









## జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవచ్చని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు.

గురువారం కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలోని ఎండ్రియాల్ గ్రామంలో ప్లాస్టిక్ రహిత గ్రామాల ఏర్పాటులో భాగంగా పైలట్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించి, ప్రతి ఇంటికి జ్యూట్ సంచులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు నేల సారాన్ని దెబ్బతీయడంతో పాటు నీటి వనరులను కలుషితం చేస్తున్నాయని తెలిపారు. పశువులు ప్లాస్టిక్‌ను తినడం వల్ల వాటి ప్రాణాలకు ముప్పు ఏర్పడుతోందని, ప్లాస్టిక్‌ను కాల్చడం వల్ల వెలువడే విషపూరిత వాయువులు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగం కారణంగా కాలువలు మూసుకుపోయి పారిశుధ్య సమస్యలు, దోమల వ్యాప్తి, వివిధ వ్యాధులు పెరిగే ప్రమాదం ఉందన్నారు. జ్యూట్ సంచుల వినియోగం పర్యావరణ హితమని, ఇవి పునర్వినియోగానికి అనుకూలంగా ఉండటంతో పాటు ఎక్కువ కాలం మన్నికగా ఉంటాయని తెలిపారు. ప్రతి కుటుంబం మార్కెట్‌కు వెళ్లేటప్పుడు జ్యూట్ సంచులను తప్పనిసరిగా వినియోగించి, ఒకసారి ఉపయోగించే ప్లాస్టిక్ సంచులకు పూర్తిగా స్వస్తి పలకాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్లాస్టిక్ రహిత గ్రామాల లక్ష్యాన్ని సాధించేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని, తమ ఇల్లు, గ్రామం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసిన గ్రామాల్లో విజయవంతంగా అమలు చేసి, అనంతరం జిల్లాలోని ఇతర గ్రామాలకు విస్తరించేలా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు స్థానిక సంస్థలు కలెక్టర్ ఎన్ వై గిరి. ఎంపీడీవో. తహసిల్దార్. సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

## అన్ని శాఖల సమన్వయంతో వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం :

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జాతీయ స్ఫూర్తిని ప్రతిబింబించేలా, పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సంపూర్ణ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమన్వయ సమావేశంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, ఆగస్టు 15న ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగే జిల్లా స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు. వేదిక, అతిథుల సీటింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, తదితర అంశాల్లో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా సమగ్ర జిల్లా ప్రగతి నివేదికను సిద్ధం చేయాలని జిల్లా ప్రణాళికాధికారి కి కలెక్టర్ ఆదేశించారు. ప్రోటోకాల్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ప్రజాప్రతినిధులు, విశిష్ట అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావనను పెంపొందించేలా విద్యార్థులతో దేశభక్తిని చాటే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని విద్యాశాఖ, సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రశంసా పత్రాల బహూకరణ కోసం శాఖల వారీగా ఉత్తమ ఉద్యోగుల వివరాలతో కూడిన ప్రతిపాదనలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ యన్ వై గిరి. డి ఆర్ వో దామోదర్ రెడ్డి , వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మాధవపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా గాంధారి మండల్ మాధవ పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పోచయ్య మాట్లాడుతూ , ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు ఆచార్య జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని. ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప మేధావిగా ఆయన సేవలను స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను భావితరాలకు చేరవేయాల్సిన. బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీజ. ఉపాధ్యాయులు మౌనిక. సువర్ణ. విద్యార్థులు పాల్గొన్నారు.



# భీమారం గ్రామం లో అంగన్వాడీ సెంటర్ లో తల్లి పాల వారోత్సవాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ నియోజకవర్గం భీమారం మండల కేంద్రం భీమారం గ్రామం లో అంగన్వాడీ సెంటర్ లో తల్లి పాల వారోత్సవాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో భీమారం గ్రామ సర్పంచ్ చెక్కపెల్లి స్వాతి - సంజీవ్ ఉపసర్పంచ్ దామెర పరమేశ్వర్ రావు కార్యదర్శి స్వప్న, ౼చీవీ సుమలత , డాక్టర్ సిద్ధూ, ఆశ వర్కర్ సంధ్య అంగన్వాడీ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి అంగన్వాడీ టీచర్స్,శ్యామల, పల్లవి, స్వరూప మరియు పిల్లలు తల్లులు పాల్గొని ఘనంగా నిర్వహించారు.



# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి.

**నీలగిరి వార్త:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ లో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను గురువారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు అర్పించిన అనంతరం అమరవీరుల స్థూపానికి కూడా పూలను సమర్పించి నివాళులు అర్పించారు. ఆజన్మాంతం తెలంగాణ ఉద్యమ కోసం పరిశ్రమించిన జయశంకర్ సార్ ను తెలంగాణ ప్రజలు ఎన్నడు మరిచిపోరని ఆయన త్యాగం కలకాలం ఉండిపోతుందని వక్తలు అన్నారు. మలిదశ ఉద్యమకారుడు ఎండి జమీలుద్దీన్ ఇటీవల మరణించిన రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు ఎండి అక్రముద్దీన్, ప్రధాన కార్యదర్శి కలికోట దేవేందర్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి ఆన్కారి ప్రభాకర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎండి అయ్యూబోధిన్, కేదారి ప్రవీణ్ కుమార్, పోత రమేష్, కోలా అశోక్ కుమార్, కారంగుల బాబురావు, తదితరులు పాల్గొన్నారు.



# క్రీడాకారుల భద్రతే తొలి విజయం: డా. బండారి రాజ్‌కుమార్

**నీలగిరి వార్త:**

కరీంనగర్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అసోసియేషన్ చీఫ్ పేట్రన్ డా. బండారి రాజ్‌కుమార్ బాక్సింగ్ అకాడమీ క్రీడాకారులు, కోచ్‌లకు ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) కిట్లను పంపిణీ చేశారు. క్రీడాకారుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యం౼లని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు డా. కృష్ణప్రియ, బాక్సర్లు సంపత్, మురళి, కోచ్‌లు, శిక్షకులు, అకాడమీ విద్యార్థులు పాల్గొన్నారు.



## చకచకా రాకా మూవీ షూటింగ్

# మెటర్నిటీ బ్రేక్‌లో

### దీపికా పదుకొణె



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె ప్రస్తుతం మాతృత్వాన్ని ఆస్వాదిస్తూ కుటుంబంతో సమయం గడుపుతున్నారు. అయితే ఆమె మెటర్నిటీ బ్రేక్ కారణంగా అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'రాకా' షూటింగ్‌కు ఆటంకం ఏర్పడుతుందనే ప్రచారం జరుగుతున్న వేళ, చిత్రబృందం అందుకు పూర్తి భిన్నంగా ముందుకు సాగుతున్నట్లు సమాచారం. సినీ వర్గాల సమాచారం ప్రకారం, దీపికా మెటర్నిటీ బ్రేక్‌ను ముందుగానే దృష్టిలో పెట్టుకుని చిత్రబృందం షూటింగ్ షెడ్యూల్‌ను ఎంతో కచ్చితంగా ఎలాన్ చేసింది. ఆమె అందుబాటులో ఉన్న సమయంలోనే ఎక్కువ భాగం సన్నివేశాలను పూర్తి చేయడంతో ప్రస్తుతం షూటింగ్ ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగుతోంది. దీపికా విరామంలో ఉన్న రోజుల్లో ఇతర ప్రధాన నటీనటులతో చిత్రీకరణ నిర్వహిస్తూ ఒక్క రోజు కూడా వృథా కాకుండా మేకర్స్ జాగ్రత్తలు తీసుకున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం దీపికా పదుకొణెకు సంబంధించిన షూటింగ్ దాదాపు పూర్తయినట్లు సమాచారం. చిన్న సన్నివేశాలు మాత్రమే ఉండగా, వాటిని తర్వాతి దశలో చిత్రీకరించే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఆమె వ్యక్తిగత జీవితానికి, సినిమా నిర్మాణానికి మధ్య ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మేకర్స్ పక్కా ప్లానింగ్ చేసినట్లు తెలుస్తోంది. 'రాకా' సినిమాలో దీపికా పదుకొణె పాత్ర కథకు అత్యంత కీలకమని సమాచారం. ఆమె పాత్ర చుట్టూనే కథలో ప్రధాన మలుపులు తిరుగుతాయని టాక్ వినిపిస్తోంది. అందుకే షూటింగ్ ప్రారంభ దశలోనే ఆమె సన్నివేశాలకు ప్రాధాన్యం ఇచ్చి పూర్తి చేసినట్లు తెలుస్తోంది. భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'రాకా' ఒకటిగా నిలిచింది. భారీ తారాగణం, హై టెక్నికల్ స్టాండర్డ్స్, భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. షూటింగ్ అనుకున్న షెడ్యూల్ ప్రకారమే కొనసాగుతుండటంతో, సినిమా విడుదల కూడా నిర్ణయించిన సమయానికే జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# తండ్రి నాగబాబుతో వరుణ్ తేజ్ బరి

## కూతురు నీహారికి నిర్మాతగా యదువంశీ మూవీ




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' ఆగస్టు 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదలకు ముందు చిత్రబృందం జోరుగా ప్రమోషన్స్ నిర్వహిస్తుండగా, తాజాగా ఓ ఇంటర్వ్యూలో వరుణ్ తేజ్ తన తదుపరి సినిమా గురించి ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. తొలిసారిగా తన తండ్రి నాగబాబుతో కలిసి ఒకే సినిమాలో నటించబోతున్నట్లు ప్రకటించారు. నాగబాబు నటుడిగా చిరంజీవి, పవన్ కళ్యాణ్, రామ్ చరణ్, సాయిధరమ్ తేజ్ సహా మెగా కుటుంబానికి చెందిన పలువురు హీరోలతో కలిసి నటించారు. అయితే ఆశ్చర్యకరంగా తన కుమారుడు వరుణ్ తేజ్‌తో మాత్రం ఇప్పటివరకు పూర్తి స్థాయి సినిమాలో స్క్రీన్ షేర్ చేసుకోలేదు. గతంలో 'హ్యాండ్స్ అప్' సినిమాలో వరుణ్ తేజ్ చిన్ననాటి పాత్రలో కనిపించినప్పటికీ, తండ్రీకొడుకుల మధ్య ఒక్క కాంబినేషన్ సీన్ కూడా లేదు. ఇప్పుడు ఆ లోటును 'బరి' సినిమా భర్తీ చేయనుంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్, నాగబాబు కలిసి నటించడమే కాకుండా, ఇద్దరి మధ్య కీలకమైన కాంబినేషన్ సీన్లు కూడా ఉంటాయని వరుణ్ వెల్లడించారు. తండ్రితో కలిసి నటించడం తనకు ఎంతో ప్రత్యేకమైన అనుభూతిగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఇక 'బరి' చిత్రాన్ని నాగబాబు కుమార్తె నిహారిక కొణిదెల నిర్మిస్తున్నారు. 'కమిటీ కుర్రాళ్లు' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు యదు వంశీ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందనున్న ఈ సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల కాలికి గాయం కారణంగా విశ్రాంతి తీసుకున్న వరుణ్ తేజ్, పూర్తిగా కోలుకున్న తర్వాత 'బరి' షూటింగ్ ప్రారంభం కానుందని తెలిపారు. తొలిసారి రియల్ లైఫ్ తండ్రీకొడుకులు వెండితెరపై కలిసి కనిపించనున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్ట్‌పై మెగా అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. 'కొరియన్ కనకరాజు' తర్వాత వరుణ్ తేజ్ కెరీర్‌లో 'బరి' మరో ప్రత్యేక చిత్రంగా నిలుస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

# ఆవారపన్‌కు సీక్వెల్ రెడీ




2007లో విడుదలైన క్లాసిక్ యాక్షన్ డ్రామా 'ఆవారపన్'. ఇమ్రాన్ హష్మీ, దిశాపటానీ నటించిన ఈ సినిమాకు 19 ఏళ్ల తర్వాత సీక్వెల్ తెరకెక్కింది. ఆగస్టు 14న ఈ 'ఆవారపన్ - 2' థియేటర్‌లలో సందడి చేయనుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. శివమ్ పండిట్ పాత్రలో ఇమ్రాన్ తిరిగి వస్తున్నాడంటూ వీడియోను పంచుకుంది. నితిన్ కక్కర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందింది.






# కింగ్ జాకీ క్వీన్..మూవీపై ఆసక్తికర అంశం

## అనుష్క కోసం 12 ఏళ్ల క్రితం రాసిన కథగా ప్రచారం



ఈ శుక్రవారం విడుదల కానున్న తెలుగు చిత్రాల్లో 'కింగ్ జాకీ క్వీన్ ' ఒకటి. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, ప్రచార చిత్రాలతో ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించిన ఈ పీరియాడిక్ క్రైమ్ డ్రామాపై సినీ వర్గాల్లో మంచి అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రానికి మరో ప్రత్యేకత ఏమిటంటే.. ప్రముఖ దర్శకుడు కిరణ్ కుమార్ చివరిసారిగా దర్శకత్వం వహించిన సినిమా ఇదే కావడం. దీక్షిత్ శెట్టి, శశి ఓదెల, యుక్తి తరేజా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మించారు. ఈ నేపథ్యంలో తాజాగా జరిగిన ప్రమోషనల్ కార్యక్రమంలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా వెల్లడించిన ఆసక్తికర విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. దర్శకుడు కిరణ్ కుమార్ ఈ కథను దాదాపు 12 ఏళ్ల క్రితమే సిద్ధం చేశారని వెల్లడించారు. అప్పట్లో ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కించాలని భావించిన కిరణ్ కుమార్, కథానాయిక పాత్ర కోసం స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టిని దృష్టిలో పెట్టుకుని స్క్రిప్ట్ రూపొందించారట. అయితే వివిధ కారణాలతో ఆ ప్రాజెక్ట్ అప్పట్లో సెట్స్‌పైకి వెళ్లలేదు. దీంతో సినిమా నిలిచిపోయినా, దర్శకుడు మాత్రం కథను వదిలిపెట్టకుండా కాలానికి అనుగుణంగా మార్పులు చేస్తూ మరింత బలోపేతం చేశారని తెలిపారు. మొదట అనుష్క కోసం రాసిన పాత్ర, కాలక్రమేణా మార్పులు చెంది ఇప్పుడు నటి యుక్తి తరేజా పోషిస్తున్న పాత్రగా రూపుదిద్దుకుందని సమాచారం. దీంతో ఎన్నో ఏళ్లుగా దర్శకుడు మనసులో ఉన్న కథ చివరకు 'కింగ్ జాకీ క్వీన్' రూపంలో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సినిమాతో మరో ఆసక్తికర అంశం కూడా ఉంది. ప్రముఖ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల సోదరుడు శశి ఓదెల ఈ చిత్రంతో హీరోగా సినీ రంగంలోకి అడుగుపెడుతున్నారు. తొలి చిత్రంతోనే పీరియాడిక్ క్రైమ్ డ్రామా వంటి విభిన్న కథను ఎంచుకోవడం ఆసక్తికరంగా మారింది. ఇక హీరో దీక్షిత్ శెట్టి కీలక పాత్రలో నటిస్తుండగా, యుక్తి తరేజా కథానాయికగా కనిపించనున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు పూర్ణచంద్ర తేజస్వి సంగీతాన్ని అందించారు.

# నవంబర్ 6న రామాయణ విడుదల

### అధికారికంగా ప్రకటించిన చిత్ర బృందం




నితీశ్ తివారీ దర్శకత్వంలో భారీ స్థాయిలో తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ'ను ప్రకటించినప్పుడే రెండు భాగాల విడుదల ఎప్పుడనేది చిత్రబృందం వెల్లడించింది. ఈ ఏడాది దీపావళి కానుకగా.. మొదటి భాగాన్ని, వచ్చే ఏడాది దీపావళికి రెండో పార్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ తెలిపారు. తాజాగా మొదటి భాగం అధికారిక విడుదల తేదీని చిత్ర నిర్మాణ సంస్థ ప్రకటించింది. నవంబర్ 6న రామాయణను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు తెలుపుతూ పోస్ట్ పెట్టింది అదే రోజున రణ్‌బీర్ కుమార్తె రాహా పుట్టినరోజు కావడంతో ఈ తేదీ ఆయనకు మరింత ప్రత్యేకం కానుంది. ఇక ఈసినిమాలో మండోదరి పాత్రలో కాజల్ కనిపించనున్నారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో ఈ చిత్రం గురించి మాట్లాడారు. ఇది ఎంతో గొప్పగా రూపొందుతోందని.. ప్రపంచదేశాలకు మన సంస్కృతిని తెలియజేయడానికి రామాయణ సరైన కథ అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందే కథలను సృష్టించగల సామర్థ్యం భారతీయ సినిమాకు ఉందని చెప్పారు. రూ.4000కోట్లతో ఈ సినిమా రూపొందుతోంది. ఇందులో రాముడిగా రణ్‌బీర్ నటించగా.. సీతగా సాయిపల్లవి, రావణుడి పాత్రలో యశ్ కనిపించనున్నారు. ఇటీవల ట్రైలర్‌ను విడుదల చేయగా అది విజువల్ వండర్‌గా యూట్యూబ్ ట్రెండిగ్‌లో నిలిచింది.

